విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, మంగళవారం 12, డిసెంబర్ 2023

# సీఎం గారూ.. బటన్ నొక్కుడు నిలిపి తుఫాను.. కరువు నష్టాల సహాయక చర్యలు చేపట్టండి

**తుఫాను.. కరువు నష్టాలు జాతీయవిపత్తుగా పరిగణించాలి**

**సీపీఐ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశంలో నేతల డిమాండ్**

**విశాలాంధ్ర - నంద్యాల:** సీఎం గారూ.. బటన్ నొక్కుడుపై ఉన్న శ్రద్ధ తుఫాను.. కరువు నష్టాల సహాయక చర్యలు చేపట్టాలని అఖిల పక్ష పార్టీ నేతలు డిమాండ్ చేశారు. రాష్ట్రంలో తుఫాను, కరువు నష్టాలను జాతీయ విపత్తుగా పరిగణించాలని కోరారు.స్థానిక సీపీఐ కార్యాలయంలో సోమవారం రాష్ట్రం లో తుఫాన్, కరువుతో అల్లాడుతున్న రైతులు, ప్రజల పై రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిరసనగా సీపీఐ రాష్ట్ర సమితి పిలుపు మేరకు జిల్లా సమితి ఆధ్వర్యంలో ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం జిల్లా కో-కన్వీనర్ జి సోమన్న అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమా వేశం జరిగింది.ఈ సమావేశంలో సీపీఐ జిల్లా సహాయ కార్య దర్శి ఎస్. బాబాఫక్రుద్దీన్, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్య దర్శి సుంకయ్య, సిపిఎం పట్టణ కార్యదర్శి వి.నరసింహులు, సీపీఐ పట్టణ కార్యదర్శి కె.ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్య క్షులు చింతలయ్య, టీడీపీ పట్టణ కార్యదర్శి సోహెల్ రాణా, సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు ఎస్ఎండీ రఫీ, ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ధనుంజయుడు, ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి శ్రీనివాసులు, ఆంధ్రప్రదేశ్ మహిళ సమాఖ్య జిల్లా సహాయ కార్యదర్శి లక్ష్మీదేవి,ఇన్సాఫ్ రాష్ట్ర సమితి సభ్యులు జిలాని భాష, సీపీఐ గోస్పాడు మండల కార్యదర్శి హరినాథ్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో తుఫానులు, కరువు కాట కాలతో రైతులు, ప్రజలు, విద్యార్థులు ఇబ్బందులకు గురవుతుంటే ఇవేమీ పట్టించుకోని సీఎం జగన్ నవరత్నాల పేరుతో బటన్ నొక్కుడు కార్యక్రమాలు పెట్టడం సరైనది కాదని, ప్రజలకు సంక్షేమ పథకాలతో పాటు ఇబ్బందులు పడుతున్న ప్రజలకు, రైతులకు సహకారం అందించేతత్వం ఉండాలని హితవు పలికారు. రాష్ట్రంలో మించింగ్ తుఫాన్ వల్ల 15 జిల్లాలలో 25 లక్షల ఎకరాల పంటలు దెబ్బతినడం జరిగిందని,9 జిల్లాల్లో వర్షాలు లేక పంటలు ఎండిపోవడం జరిగిందని, జిల్లాలో 29 మండలాల్లో 16 మండలాలు వర్షాలు రాక పంటలు చేతికి అందక రైతులు ఆత్మహత్య చేసుకునే పరిస్థితి వచ్చినా వ్యవసాయాధికారులు తూతూ మంత్రంగా 6 మండలాలు మాత్రమే కరువు మండలాలు ప్రకటించడం దుర్మార్గమన్నారు. డోన్, ప్యాపిలి, బేతంచెర్ల మూడు మండలాల్లో కరువు విలయతాండవం చేస్తుంటే బేతంచెర్ల మండలాన్ని ఆర్థికమంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి తన సొంత మండలాన్ని మాత్రమే కరువు మండలంగా ప్రకటించారని విమర్శించారు.రాష్ట్రప్రభుత్వం జాతీయ విపత్తుగా ప్రకటించి కరువు, కాటకాలతో ఇబ్బంది పడుతున్న రైతులు, ప్రజలను ఆదుకోవాలని కోరుతూ ఈనెల 14న కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే ధర్నాలో రైతులు, ప్రజలు విద్యార్థులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.సమావేశంలో ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి విష్ణుకుమార్, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రిస్వామి, సుధా కర్, సీపీఐ నాయకులు కరీంభాషా సాంబ తదితరులు పాల్గొన్నారు.

# సదస్సులో భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తాం

**విశాలాంధ్ర-డోన్:** గొర్రెల, మేకల పెంపకం దారుల సంక్షేమం, జీవాల సంరక్షణ, జీవన ఉపాధి సమస్యలపై ఈ నెల 13వ తేదీన డోన్ పట్టణంలోని లక్ష్మీ ఫంక్షన్ హాల్ నందు జరిగే ఆంధ్రప్రదేశ్ గొర్రెల మేకల పెంపక దారుల సదస్సును విజయవంతం చేయాలని చేతి వృత్తిదారుల సమాఖ్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామాంజ నేయులు అన్నారు. సోమవారం డోన్‌లోని నక్కి రామన్న భవనంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కె. రామాంజనేయులు,సీపీఐ జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడులు మాట్లాడుతూ ఎన్నికల్లో అధికారంలోకి రావడం కోసం వ్యవసాయ దానికి అనుబంధంగా ఉన్న గొర్రెల మేకల పెంపకదారుల సంక్షేమం కోసం పనిచేస్తున్నామని వారన్నారు. ఈ రాష్ట్రంలో 2000 కోట్లకు గొర్రెలు, మేకలుల సంపద దాదాపు నాలుగు కోట్ల కుటుంబాలు ప్రధానంగా గొర్రెల మేకల పైన ఆధారపడి జీవనం కొనసాగిస్తున్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఐదేళ్లల్లో ఐదు వేల కోట్లు ఖర్చు చేసిందన్నారు.సబ్సిడీతోరైతు వాటా 30 వేలతో 17,0000 లబ్ధిదారులకు ఇచ్చిందని,ఇదే తరహాలో ఆంధ్రాలో ఇవ్వాలన్నారు. గొర్రెలను మేకలను సీజనల్ వ్యాధుల నుండి గుర్తించడంలో వెటర్నింగ్ అధికారులు పని విధానం బాగాలేదన్నారు. అంతేగాక ఫారెస్ట్ అధికారులు గొర్రెలు మేకల మేపుకొనుటకు వెళ్లిన వారిని ఇబ్బందులకు గురి చేయడం మంచిది కాదన్నారు. తక్షణమే జీవాలు మేపుకొనుటకు ప్రభుత్వ భూములు గ్రామ కంతలను గొర్రెలు, మేకలు మేపుటకు తక్షణమే భూములు కేటాయించాలన్నారు. అనేక డిమాండ్స్ తో ఈ నెల 13న రాష్ట్రవ్యాప్తంగా అనేకమంది ప్రతినిధులు పాల్గొంటున్నారని ఆయన అన్నారు.సీపీఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు మాట్లాడుతూ నంద్యాల జిల్లాలో 18 మండలాల్లో తీవ్ర కరువు పరిస్థితులు నెలకొన్నాయన్నారు. అయితే డోన్, ప్యాపిలి మండలాలను కరువు మండలాలుగా ప్రకటించక పోవడం సిగ్గు చేటన్నారు. కేంద్ర కరువు బృందం కర్నూలు జిల్లాలో పర్యటిస్తుందని, నంద్యాల జిల్లాలో పర్యటించి కరువు మండలాలుగా ప్రకటించాలని కోరారు. ఈ సదస్సుకు చేతివృత్తిదారుల సమాఖ్య జాతీయ నాయకులు జె.వి సత్యనారాయణమూర్తి ,మాజీ జెడ్పిటిసి సభ్యులు చైర్మన్ ఏపీ గొర్రెల మేకల పెంపకదారుల సమైక్య నాయకులు వై. నాగేశ్వరరావు యాదవ్, ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి.రామచంద్రయ్య, జమ్ములయ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆంధ్రప్రదేశ్ కౌలు రైతుల సంఘం నాయకులు తదితరులు రాష్ట్ర నాయకులు పాల్గొంటున్నారని తెలిపారు. ఈ సమావేశంలో సీపీఐ మండల కార్యదర్శి ఎస్. పులిశేఖర్, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి శివయ్య, గౌండ బాషా, రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# గొర్రెలు మేకల పెంపకందారుల రాష్ట్ర సదస్సు విజయవంతం చేయండి

**జిల్లా సీపీఐ కార్యదర్శి రంగనాయుడు**

**విశాలాంధ్ర-బనగానపల్లె :** ఈనెల 13న గొర్రెల మేకల పెంపకం దారుల సంక్షేమ రాష్ట్ర సదస్సు విజయవంతం చేయాలని జిల్లా సీపీఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు పేర్కొన్నారు.స్థానిక సీపీఐ కార్యాలయంలో జిల్లా కార్యదర్శి రంగనాయుడు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా గొర్రెల మేకల పెంపకం దారుల సమస్యలపై డోన్‌లోని లక్ష్మీఫంక్షన్ హాల్‌లో ఈనెల 13న చర్చిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం మాదిరిగా ప్రతి గొర్రెల పెంపకందారులకు 90 శాతం రాయితీతో రూ.2 లక్షలు మంజూరు చేసి జీవనోపాధి కల్పించాలన్నారు. గొర్రెల మేకల సహకార సంఘాల జిల్లా యూనిట్లకు నూతనంగా ఏర్పడిన జిల్లాల ఆధారంగా ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ఫెడరేషన్‌కు ఎన్నికల జరపాలన్నారు. కరువు ప్రాంతాల్లో బోర్లు వేసి నీటి సౌకర్యం జీవాలకు పశు హాస్టల్ ఏర్పాటు (క్యాంటీల్ క్యాంపులు) తదితర పోషకాలు కలిగిన ధాన్యాన్ని అందించాలన్నారు. గ్రామ సచివాలయాల్లో వెటర్ని పోస్టులు ఖాళీలను కురువలతో భర్తీ చేయాలన్నారు. అడవుల్లో జీవాలు మేపుకోవడానికి అటవీ అధికారులు వేధింపులు అరికట్టాలి పుల్లరి లేదా శిస్తులు జరిమాణాలు రద్దు చేయాలన్నారు. సమావేశానికి ఏపీ రైతుసంఘం రాష్ట్ర అధ్యక్షులు వి.రామచంద్రయ్య, రాష్ట్రప్రధాన కార్యదర్శి చేతి వృత్తి దారుల సమాఖ్య ఏపీ కె.రామాంజనేయులు, చేతివృత్తి దారుల సమైక్య జాతీయ నాయకులు జెవి సత్యనారాయణ మూర్తి తదితరులు హాజరవుతున్నట్లు తెలిపారు. అనంతరం కర పత్రాలు విడుదల చేశారు.కార్యక్రమంలో సీపీఐ సీనియర్ నాయకులు సంజీవులు, సీపీఐ మండల కార్యదర్శి సుబ్బారెడ్డి, ఏఐటీయూసీ నంద్యాల జిల్లా కార్యదర్శి శివ బాలకృష్ణ, జిల్లా ప్రజా నాట్యమండలి కార్యదర్శి శివయ్య, గిరిజన సమాఖ్య జిల్లా అధ్యక్షుడు కాలింగిరి రాముడు, శివ నాగయ్య, సుబ్బయ్య ( రవి), ఏఐటీయూసీ కార్యదర్శి కుల్లాయి స్వామి తదితరులు పాల్గొన్నారు.

## జనవరి నుంచి నల్లమల అటవీలో ప్లాస్టిక్ నిషేధం

**విశాలాంధ్ర - రుద్రవరం :** జనవరి 1 నుంచి అహోబిలం నల్లమల అడవుల్లో పూర్తిగా ప్లాస్టిక్ వస్తువులను నిషేధించినట్లు రుద్రవరం ఫారెస్ట్ రేంజ్ అధికారి శ్రీపతి నాయుడు తెలిపారు. సోమవారం ఆయన స్థానిక ఫారెస్ట్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. అహోబిలం నల్లమల్ల అడవుల్లో ఎగువ అహోబిల లక్ష్మీ నరసింహ స్వామి, పావన లక్ష్మీనరసింహస్వామి, క్షేత్రాలు ఉన్నందున భక్తులు ప్రతిరోజూ అధిక సంఖ్యలో వెళ్లి క్షేత్రాలు దర్శించుకుంటారన్నారు. ఈ సమయంలో భక్తులు ఎక్కువగా ప్లాస్టిక్‌తో తయారుచేసిన కవర్లు ఇతర వస్తువులను ఉపయోగిస్తున్నారన్నారు. దారిలో వీటిని ఎక్కడ పడితే అక్కడ పడవేస్తున్నారన్నారు. అడవుల్లో సంచరించే జంతువులు, వన్య ప్రాణులు వీటిని తినడం వల్ల మృత్యువాత పడుతున్నాయన్నాని గుర్తు చేశారు. అంతేకాకుండా అడవుల్లో ప్లాస్టిక్ తో తయారు చేసిన వస్తువులను ఎక్కడపడితే అక్కడ వడ వేయడం వల్ల వర్షాలు కురిసిన సమయంలో నీరు భూమిలోకి వెళ్లకుండా వాగులు వంకల ద్వారా బయటకు వెళ్లడం ద్వారా భూగర్భ జలాలు అడుగంటుతున్నాయన్నారు.అందువల్ల అహోబిలం నల్లమల అటవీ ప్రాంతాల్లో పూర్తిగా ప్లాస్టిక్ నిషేధించడం జరిగిందన్నారు. ఎవరైనా ప్లాస్టిక్ తయారుచేసిన వస్తువులను కవర్స్ ను అడవులకు తీసుకొని పడ వేస్తే అటువంటి వారికి జరిమానా విధించడం జరుగుతుందన్నారు. అందువల్ల ప్రయాణికులు, భక్తులు, బాటసారులు, ఫారెస్ట్ అధికారులకు సహకరించి ప్లాస్టిక్ నిషేధానికి సహకరించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో అహోబిలం డిప్యూటీ రేంజ్ అధికారి ముత్తుజ సిబ్బంది పాల్గొన్నారు.

## అవినీతి కొండంత... తేలింది గోరంత...!

**విశాలాంధ్ర- ఉయ్యాలవాడ:** ప్రభుత్వం చేపట్టిన గృహ నిర్మాణ పథకంలో భాగంగా ఆ శాఖ అధికారులు పాల్పడిన అవినీతి కొండంత అయితే సామాజిక తనిఖీలో గోరంత మాత్రమే చూపించారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో మండల అధ్యక్షురాలు బుడ్డా భాగ్యమ్మ అధ్యక్షతన ఉపాధి సామాజిక తనిఖీ బహిరంగ సభ సమావేశం నిర్వహించారు. ఈనెల 1 నుండి 10వరకు ఒక ఎస్ఆర్పి, 8 మంది డిఆర్పీలు గ్రామాల్లో పర్యటించి చేపట్టిన పనులపై ఆరా తీశారు. అయితే ఇందులో హౌసింగ్ శాఖకు సంబంధించి గత ప్రభుత్వ హయాంలో నిర్మించిన భవనాలకు ఈ ప్రభుత్వ హయాంలో బిల్లులు మంజూరు చేయించి ఆ శాఖ సంబంధించిన అధికారులు లక్షలాది రూపాయలకు అవినీతికి పాల్పడ్డారు.కేవలం రూ.80,441లు మాత్రమే దుర్వినియోగం అయినట్లు వెల్లడి కావడం విశేషం. గతేడాది ఏప్రిల్ నుండి ఈ ఏడాది మార్చి వరకు ఉపాధి హామీలో 657 వివిధ రకాల పనులకు సంబంధించి రూ.3,87,87,822లు ప్రభుత్వం ఖర్చు చేయగా ఇందులో లోపాలు రూ. 6,806లు వెల్లడి కాగా ఈ మొత్తాన్ని సంబంధిత శాఖ వారి నుండి గ్రామ సభలోనే రికవరీ చేయడం జరిగింది. కార్యక్రమంలో ప్రొసీడింగ్ ఆఫీసర్ భాస్కర్ నాయుడు, జిల్లా విజిలెన్స్ అసిస్టెంట్ అధికారిణి షబీబారాణి, ఎంపీడీవో ఉమామహేశ్వరరావు, ఏపీడీలు సాంబశివరావు, అన్వర్‌బేగం,ఏపీవో రవిప్రకాష్, ఆయాశాఖల అధికారులు, టెక్నికల్ ఫీల్డ్, అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## ఆలిండియా సాఫ్ట్ బాల్ పోటీలకు విద్యార్థి ఎంపిక

**విశాలాంధ్ర-పాణ్యం :** మండల పరిధిలోని నెరవాడ సమీపంలోని శాంతిరం కాలేజ్ ఆఫ్ ఫార్మసీ విద్యార్థి చేతన్ ఆల్ ఇండియా సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపల్ డా.మధుసూదనశెట్టి తెలిపారు.ఈసందర్భంగా కళాశాల ఫిజికల్ డైరెక్టర్ జి.మునిశంకర్ మాట్లాడుతూ ఈనెల 8న అనంతలక్ష్మి ఇంజనీరింగ్ కళాశాల, ఇటుకలపల్లి,అనంతపురం జిల్లాలో జరిగిన సాఫ్ట్‌బాల్ ఆలిండియా సాఫ్ట్ బాల్ ఎంపిక పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో బి.ఫార్మసీ మూడో సంవత్సరం చదువుతున్న చేతన్ అత్యంత ప్రతిభ కనబరిచి ఆల్ ఇండియా సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపికయ్యారన్నారు.ఈ పోటీలలో ఎంపికైన జట్టు ఆల్ ఇండియాలో జరిగే సాఫ్ట్ బాల్ పోటీల్లో పాల్గొనడం జరుగుతుందన్నారు. ఆర్జీయం గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ ఎండి శివరాం ప్రతిభ కనబరిచిన క్రీడాకారున్ని అభినందించారు. కార్యక్రమంలో అధ్యాపక మరియు అధ్యాపకేతర బృందం విద్యార్థిని అభినందించారు.

## పంటల నమోదు తప్పనిసరి

**విశాలాంధ్ర- వెలుగోడు:** పీఎం కిసాన్ సమ్మాన్ నిధి యోజన కింద 16వ విడత సాయం అందాలంటే తప్పనిసరిగా ఈ కేవైసి పూర్తి చేయాలని వ్యవసాయ అధికారి పవన్ కుమార్ తెలిపారు. వెలుగోడు రైతు భరోసా కేంద్రంలో సోమవారం ఏ.ఓ రైతులకు ఈ కే వైసి చేయించారు.ఆయన మాట్లాడుతూ ఈ ప్రక్రియ పూర్తి చేసిన వారికే 16 వ విడత డబ్బులు జమ అవుతాయని ఏవో అన్నారు. ఇదివరకే ఈ-కేవైసీ పూర్తి చేసినట్లయితే వాళ్లకి సంబంధించి ఆధార్‌నంబర్ అప్డేట్ అయినట్లు చూపిస్తుంది. మరి ఇంకా ఈ-కేవైసీ పూర్తి చేయని వాళ్ల వెంటనే ఆ పనిని పూర్తి చేసి భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలని ఏవో రైతులకు సూచించారు. ప్రతి ఏటా రూ.6 వేలు మూడు విడతల్లో రైతుల ఖాతాల్లో ప్రభుత్వం జమ చేస్తోంది. ఆధార్‌తో బ్యాంక్ అకౌంట్ లింక్ అయిన వారికి మాత్రమే ఖాతాల్లో నగదు జమ అవుతుంది. కాబట్టి ఆధార్‌తో మీ బ్యాంక్ అకౌంట్ లింక్ అయ్యిందో లేదో చూసుకోవాలని ఏ.ఓ అన్నారు. ఒక వేళ బ్యాంక్ ఖాతా లింక్ కాలేని సందర్భంలో ఏటీఎం కేంద్రానికి వెళ్లి సర్వీస్ ఆప్షన్ లో ఆధార్ రిజిస్ట్రేషన్ ను పూర్తి చేసుకోవచ్చు అన్నారు.

## ఆడుదాం ఆంధ్ర ద్వారా ప్రతిభ గుర్తింపు

**విశాలాంధ్ర -డోన్ రూరల్ :** యువతి యువకులలో ఉండే ప్రతిభను ఆడుదాం ఆంధ్ర అనే కార్యక్రమం ద్వారా వెలుగులోకి తీసుకురావచ్చని ఎంపీడీవో శ్రీనివాసులు తెలిపారు. ఆడుదాం ఆంధ్ర అనే పోటీలకు ప్రభుత్వం పంపిన వివిధ ఆటల సామాగ్రిని సోమవారం శ్రీనివాసులు పరిశీలించారు.ఈసందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ మొదట గ్రామ, పట్టణ స్థాయిలో గెలుపొందిన వారికి మండల, జిల్లా,రాష్ట్ర స్థాయిల్లో పోటీలు జరిపి పోటీలలో గెలుపొందిన వారికి ప్రోత్సాహక బహుమతులు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఓ నాగరాజు, సీనియర్ అసిస్టెంట్ సుధీర్ పాల్గొన్నారు.

## గిరిజనుల గృహాల్లో విద్యుత్ వెలుగులేవీ..!

**విశాలాంధ్ర - జూపాడుబంగ్లా :** మండలంలోని పారుమాంచాల మజరా సిద్దేశ్వరం గ్రామ గిరిజన కుటుంబాల్లో విద్యుత్తు వెలుగులు నింపలేని విద్యుత్ శాఖ ఏఈ గత రెండేళ్లుగా పూర్తి నిర్లక్ష్యం వ్యవహరిస్తూ.. విద్యుత్ అందించడంలో పూర్తిగా విఫలం చెందారని తక్షణమే వారిపై చర్యలు తీసుకోవాలని సీపీఐ జిల్లా నాయకులు రమేష్ బాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే 20 ఏళ్లుగా పూరి గుడిసెల్లో నివాసం ఉంటున్న గిరిజన కుటుంబాలకు ఇళ్లపటాలిచ్చి, గృహాలు నిర్మించి ఇవ్వాలని కోరుతూ సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో స్పందన కార్యక్రమంలో తహసీల్దార్ పుల్లయ్యయాదవ్‌కి గిరిజననాయకులు నరసింహాతో కలిసి వినతిపత్రం అందించారు. సిద్దేశ్వరం గ్రామ గిరిజనుల సమస్యల పట్ల అభివృద్ధి పట్ల అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఈ ప్రభుత్వం గిరిజనుల అభివృద్ధికి పాటుపడదా అని వారు ప్రశ్నించారు. స్వాతంత్రం వచ్చి 75 ఏళ్లు గడుస్తున్నా వారు పూరి గుడిసెల్లో అంధకారంలో గిరిజనులు నివసించాల్సిన దుస్థితి నెలకొందన్నారు. గిరిజన కుటుంబాలను పర్యవేక్షించే పరిస్థితి లేదన్నారు.ఎమ్మెల్యే ఆర్థర్‌కి గిరిజనుల సమస్య వివరించిన వారు పట్టించుకోవడం లేదన్నారు. తక్షణమే గిరిజనుల కుటుంబాలకు విద్యుత్ సౌకర్యం కల్పించాలని, నివాసం ఉన్న ప్రాంతాన్ని గుర్తించి ఇళ్ల పట్టాలు మంజూరు చేయాలని వారు డిమాండ్ చేశారు. లేని పక్షంలో గిరిజనులతో కలిసి తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరాహారదీక్షలకు సిద్ధమవుతామని వారు హెచ్చరించారు. ఈకార్యక్రమంలో నరసింహ, గిరిజనులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైలానికి పోటెత్తిన భక్తజనం

**శివనామస్మరణతో మారుమోగిన శ్రీశైలం**

**సాంప్రదాయబద్ధంగా లక్ష దీపోత్సవం**

**విశాలాంధ్ర - శ్రీశైలం :** ప్రముఖ శైవ క్షేత్రంగా శక్తిపీఠంగా విరజిలుతున్న శ్రీశైల మహా క్షేత్రంలో కార్తీక మాస చివరి సోమవారాన్ని పురస్కరించుకొని దేశ నలుమూలల నుండి అధిక సంఖ్య లో భక్తులు శ్రీశైలం చేరుకొని పవిత్ర పాతాళగంగలో పుణ్య

స్నానాలు ఆచరించి కార్తీకదీపం వెలిగించి తమ తమ మొక్కులు తీర్చుకుంటున్నారు. భక్తులరద్దీకి అనుగుణంగా స్వామివారి అలంకార దర్శనాన్ని మాత్రమే అనుమతించారు. భక్తుల సౌకర్యార్థం క్యూలైన్‌లో అల్పాహారము పాలు నీళ్ల బిస్కెట్లు దేవస్థానం వారు అందించారు. భక్తులకు తగినన్ని లడ్డు ప్రసాదాలు అందించినందుకు ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు కూడా ఈవో తెలిపారు. భక్తులు కార్తీక దీపాలు వెలిగించుకునేందుకు శివ మాడవీధులు గంగాధర మండపం వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. భక్తులు పెద్ద ఎత్తున తరలి రావడంతో రింగ్ రోడ్ అంతా కూడా వాహనాలతో కిక్కిరిసింది. దీంతో వాహన దారులు తీవ్ర ఇబ్బందులు పడ్డామని వాపోయారు. ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా ఏర్పాట్లు సక్రమంగా లేవని పలువురు భక్తులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. సుమారు లక్షల మంది పైగా భక్తులు స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారని అంచనా రూములు దొరకపోవడంతో భక్తులు ఆరు బయటనే ఫుట్ పాత్‌పై గతి లేని పరిస్థితుల్లో తమ నిద్రను రాత్రంతా కొనసాగించినట్లు పలువురు భక్తుల ఆవేదన వ్యక్తం చేశారు.

**సాంప్రదాయబద్ధంగా లక్ష దీపోత్సవం**

కార్తీకమాస చివరి సోమవారాన్ని పురస్కరించుకుని పుష్కరిణి వద్ద సాంప్రదాయ బద్ధంగా లక్ష దీపోత్సవం పుష్కరిణి హారతి కార్యక్రమాన్ని ఆలయ అర్చక స్వాములు సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు. పుష్కరిణి వద్ద దీపాలతో ఏవిధ ఆకృతలతో అలంకరించి శివనామస్మరణతో భక్తుల చేత కార్తీకదీపాలు వెలిగించారు.దశ హారతులను చూసి భక్తులు శివనామ స్మరణతో పుష్కరిణి శివనామ స్మరణతో మారు మోగింది. ఆలయ ఈవో పెద్దిరాజు దంపతులు, ఆలయాధి కారులు, భక్తులు పాల్గొన్నారు.

## ముస్లిపల్ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి - ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సుంకయ్య

**విశాలాంధ్ర - నంద్యాల:** ఏఐటీయూసీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర సమితి పిలుపు మేరకు సోమవారం నంద్యాల మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించడం జరిగిందని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సుంకయ్య, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు ప్రసాద్, పట్టణ కార్యదర్శి డి శ్రీనివాసులు, సీపీఐ సీనియర్ నాయకులు సంజీవులు, నంద్యాల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు రంజిత్, ప్రతాప్ లు తెలిపారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పి సుంకయ్య మాట్లాడుతూ రాష్ట్రంలోని వివిధ మున్సిపల్ కార్పొరేషన్, నగర పంచాయతీలలో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్, పర్మినెంట్ పారిశుద్ధ్య ఇంజనీరింగ్ విభాగంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కార్మికులు, స్కూల్ స్వీపర్స్, డ్రైవర్స్ టాయిలెట్ వర్కర్స్ సమస్యల పరిష్కారానికై ఈ నెల 27న రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మున్సిపాలిటీలన్నీ సమ్మెలోకి పోవడం జరుగుతుందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం మున్సిపల్ రంగంలో ఔట్సోర్సింగ్ లో పనిచేస్తున్న పారిశుద్ధ కార్మికులను పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని, చనిపోయిన వారికుటుంబంలో 60 సంవత్సరాలు దాటిన వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో శివరాముడు, మస్తానయ్య, మంగమ్మ, మద్దయ్య, లక్ష్మయ్య, జయమ్మ ఎస్తేరమ్మ రాణి, మద్దయ్యతోపాటు 100 మంది కార్మికులు పాల్గొన్నారు.

## 4 వేల టన్నుల రేషన్ బియ్యం పట్టివేత

**విశాలాంధ్ర-చాగలమర్రి :**ఉమ్మడి జిల్లా పరిధిలో నాలుగేళ్లలో 4వేల టన్నుల అక్రమ రేషన్ బియ్యం స్వాధీనం చేసుకున్నట్లు పౌరసరఫరాలశాఖ జిల్లా అధికారి వెంకటరాముడు తెలిపారు. స్థానిక తహసీల్దారు కార్యాలయాన్ని సోమవారం ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. అనంతరం మండల కేంద్రంలో జరుగుతున్న రేషన్ పంపిణీ విధానం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 1,204 రేషన్ దుకాణాలు ఉండగా 351ఎండీయూ ఆపరేటర్లు ఉన్నారని వివరించారు. గ్రామాల్లో రేషన్ పంపిణీ సక్రమంగా మరిగేలా అన్ని రకాల చర్యలు తీసుకున్నామని ఆయన వివరించారు. గత నాలుగు సంవత్సరాల కాలంలో పట్టుబడిన శివేల టన్నుల రేషన్ బియ్యం వేలంపాట వేయడం జరిగిందని తెలిపారు. గతేడాది సీజన్లో నంద్యాల జిల్లాలో పండించిన జొన్న దిగుబడులు దాదాపు 3వేల టన్నులు కొనుగోలు చేసి నెల కాలంలో రేషన్ దుకాణాల ద్వారా ప్రజలకు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ ఏడాది ప్రస్తుతం జొన్నలు కొనుగోలు చేసేందుకు సిద్ధంగా ఉన్నామని వివరించారు. జిల్లాలో రేషన్ పంపిణీలో భాగంగా దాదాపు 300ల టన్నుల కందిపప్పు వచ్చిందని తెలియజేశారు. కార్యక్రమంలో నంద్యాల సీఎస్ డీటీ ప్రసాద్, చాగలమర్రి డీటీ విజయ్ కుమార్ పాల్గొన్నారు.

## శ్రీసుబ్రహ్మణ్యేశ్వరుడి సన్నిధిలో..!

**విశాలాంధ్ర-పాణ్యం:** ప్రముఖ శైవ క్షేత్రం మండల పరిధిలోని ఎస్. కొత్తూరులో వెలసిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారిని కర్నూలు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి మల్లేశ్వరి దంపతులు సోమవారం దర్శించుకున్నారు. ఆలయ ప్రధాన అర్చకులు, సిబ్బంది వారికి ఆలయం మర్యాదలతో స్వాగతం పలికి స్వామివారికి అభిషేకములు, విశేష పూజలు,అర్చనలు నిర్వహించడం జరిగింది.అనంతరం ఆలయ ఆశీర్వాద మండపం నందు ప్రధాన అర్చకులు నారాయణ స్వామి,సురేష్ స్వామి,కిట్టయ్య స్వామి జడ్జి దంపతులను పూలమాలతో సత్కరించి స్వామివారి దివ్య ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి సాంకేతిక సదస్సులు

**విశాలాంధ్ర-పాణ్యం :** సాంకేతిక సమస్యల పరిష్కారానికి సదస్సులు సరైన వేదికగా నిరుస్తాయని హైదరాబాదు వీజేఐటి ప్రొఫెసర్ డాక్టర్ ఓబులేసు అన్నారు. మండల పరిధిలోని నెరవాడ సమీపంలోని ఆర్జీఎం ఇంజనీరింగ్ కళాశాలలో సిఎస్ఈ విభాగం ఆధ్వర్యంలో ఐదు రోజులపాటు జరిగే ఎఫ్డిపి కార్యక్రమానికి ఆయన ముఖ్యవక్తగా పాల్గొన్నారు. ఆర్జియం, జేఎన్టీయూఏ సంయుక్తంగా నిర్వహించే ఈసదస్సులో డేటా అనలిటిక్స్ ఎమర్జింగ్ ట్రెండ్స్ అనే అంశం పై చర్చించారు.18 సాంకేతికసెషన్లు డేటా అనలిటిక్స్‌లోని వివిధ సాధనాలపై దృష్టిసారించినట్లు తెలిపారు. ఆర్టిఫిషియల్ ట్రెండ్స్, టూల్స్ మెషిన్ లెర్నింగ్ డీప్ లర్నింగ్ వంటి అంశాలపై చర్చించారు. కేసు స్టడీ ఉత్తమమైనదన్నారు. మెషిన్ లెర్నింగ్ మోడల్స్ రూపకల్పనపై ప్రయోగాత్మకంగా వివరించారు. ఆర్టిఫిషియల్ ట్రెండ్స్, మిషనరీ ఆర్టి ఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రాముఖ్యతను కొత్తపద్ధతులను నైపుణ్యాలను వివరించారు.కార్యక్రమంలో ఆర్జీఎం కళాశాల ప్రిన్సిపల్ డా.జయచంద్ర ప్రసాద్, డీన్ డాక్టర్అశోక్ కుమార్, హెచ్‌ఓడి డా.సుబ్బారెడ్డి, డా.ప్రహ్లాద రావు, డా.రామిరెడ్డి, డా.కవిరాసన్, నరేష్ కుమార్ పాల్గొన్నారు.

## త్వరలో భూహక్కు పత్రాల పంపిణీ

**విశాలాంధ్ర-చాగలమర్రి :** మండలంలోని దళితులకు గతంలో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా పంపిణీ చేసిన భూమికి భూహక్కు పత్రాలను త్వరలో అందజేయనున్నట్లు ఎస్సీ కార్పొరేషన్ సీనియర్ సహాయకులు గంగాధర్‌ఆచారి తెలిపారు.చాగలమర్రి తహసీల్దారు కార్యాలయంలో డీటీ విజయ్ కుమార్ సోమవారం దళిత లబ్ధిదారుల జాబితాపై సంతకాల సేకరణ చేపట్టారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో దళితులకు. ప్రభుత్వం పంపిణీ చేసిన భూమికి ఎస్సీ కార్పొరేషన్ పరిధిలో మార్టిగేజ్ చేయబడి ఉందన్నారు. ప్రభుత్వం భూహక్కు పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఎస్సీకార్పొరేషన్ పరిధిలోని మార్టేజ్ను తొలగించి లబ్దిదారులైన దళితులకు రిజిస్ట్రేషన్ చేయించి ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.మండలంలోని పెద్దబోధనం-27, మల్లె వేములు-4,రాంపల్లె-3,చిన్నబోధనం-3,చాగలమర్రి ఒక లబ్ధిదారుడు ఉన్నట్లు గంగాధర్‌ఆచారి వెల్లడించారు.

## వైఎస్సార్ లా నేస్తం విడుదల

**విశాలాంధ్ర - నంద్యాల:** కొత్తగా న్యాయవాద వృత్తిలో ప్రవేశించి యువ న్యాయవాదులు వారి వృత్తిలో స్థిరపడే వరకు జూనియర్ న్యాయవాదులను ప్రోత్సహిస్తూ 'వైఎస్సార్ లా నేస్తం' ద్వారా ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా.మనజీర్ జీలాని సమూన్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా.మనజీర్ జీలాని సామూన్ మాట్లాడుతూ వైయస్సార్ లా నేస్తం పథకం కింద రాష్ట్రంలో అర్హులైన 2,807 మంది జూనియర్ న్యాయవాదులకు 7.98 కోట్ల ఆర్థిక సహాయాన్ని సీఎం జగన్ విడుదల చేశారన్నారు. జిల్లాలో 98మందికి నెలకు 5 వేల రూపాయల చొప్పున 29.40 లక్షలను వారి ఖాతాల్లో జమ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ సంక్షేమ ప్రభుత్వ సలహాదారు హబీబుల్లా, మార్కెట్ చైర్మన్ పిపి నాగిరెడ్డి, నందికొట్కూరు ఎమ్మెల్యే తోగూరు ఆర్థర్, ఏపిఎస్పీడిసిఎల్ డైరెక్టర్ శశికళ రెడ్డి, జూనియర్ అడ్వకేట్ లు పాల్గొన్నారు. అనంతరం లబ్ధి పొందిన యువ లాయర్లకు 29.40 లక్షల విలువ గల చెక్కును అతిథులు అందచేశారు.

## నాదేండ్లను అరెస్ట్ చేయడం అప్రజాస్వామికం

**విశాలాంధ్ర - ఆళ్లగడ్డ :** జనసేన రాష్ట్ర పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్, ఇతర నాయకులను అరెస్టు చేయడం అప్రజాస్వామికమని, అన్యాయమని ప్రశ్నించే గొంతుకను ఈ ప్రభుత్వం అణచివేస్తున్నదని ప్రజా సమస్యల కోసం పోరాటం చేస్తున్న జనసేన నాయకులను వెంటనే విడుదల చేయాలని జనసేన నాయకులు ఇరిగెల రాంపుల్లారెడ్డి అన్నారు. సోమవారం పార్టీకార్యాలయంలో మాట్లాడుతూ విశాఖపట్నంలోని టైకూన్ జంక్షన్ వాస్తు బాగాలేదని మూసివేయడంతో అక్కడి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని సమస్యను పరిష్కరించాలని శాంతియుతంగా నిరసన తెలుపుతున్న రాష్ట్ర జనసేన నాయకులను అరెస్టు చేయడం ఎంతవరకు సబబని ప్రశ్నించారు.ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కు కూడా ప్రజలకు, ప్రతిపక్షాలకు లేకుండా ఈప్రభుత్వం ఉక్కుపాదంతో అణచివేయాలని ప్రయత్నం చేస్తోందని, ఇది ఎంత వరకు సమంజసమన్నారు. ప్రజల ఇబ్బందులు గమనించి తక్షణమే జంక్షన్‌ను తెరిపించాలని కోరారు. సూర్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర కర్నూలు
www.visalaandhra.com
కర్నూలు,మంగళవారం 12,డిసెంబర్ 2023



# వైఎస్సార్ లా నేస్తం...న్యాయవాదులకు ఆర్థిక సహకారం

▶జిల్లాలో 135 మంది జూ. న్యాయవాదులకు లబ్ధి

▶జిల్లా కలెక్టర్ డా.జి.సృజన

**విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు :** వైఎస్సార్ లా నేస్తం పథకం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం జూనియర్ న్యాయవాదులకు ఆర్థిక సహకారం అందజేయడం జరిగిందని జిల్లాలో 135 మంది జూనియర్ న్యాయవా దులకు రూ.40,50,000/-లు బ్యాంకు ఖాతాల్లో రాష్ట్ర ప్రభుత్వం జమ చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ డా.జి.సృజన పేర్కొన్నారు.సోమవారం వైఎస్సార్ లా నేస్తం పథకం ద్వారా 2023-24 సంవత్సరానికి సంబంధించి నెలకు రూ.5వేలు చొప్పున జూలై 2023 నుంచి డిసెంబరు 2023 వరకు ఆరు నెలలకు సంబంధించిన రెండవ విడత నగదు మొత్తాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్ రెడ్డి తాడేపల్లి ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం నుంచి బటన్ నొక్కి జూనియర్ న్యాయవాదుల ఖాతాల్లో జమ చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.వైఎస్ఆర్ లా నేస్తం ప్రత్యక్ష ప్రసారాన్ని కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి వీక్షించిన జిల్లా కలెక్టర్ డా.జి.సృజన, నగర మేయర్ బివై.రామయ్య, కర్నూలు శాసనసభ్యులు హాఫీజ్ ఖాన్,జూనియర్ న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వైఎస్ఆర్ లా నేస్తం పథకం ద్వారా న్యాయ విద్య పూర్తి చేసుకున్న జూనియర్ న్యాయవాదులు న్యాయవృత్తిలో నిలదొక్కుకునేందుకు గాను రాష్ట్ర ప్రభుత్వం జూనియర్ న్యాయవాదులకు స్టైఫండ్ రూపంలో ఆర్థిక చేయూతను అందించాలనే లక్ష్యంతో వైఎస్ఆర్ లా నేస్తం అనే పథకానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. ఈ పథకం ద్వారా అర్హులైన జూనియర్ న్యాయవాదులకు నెలకు 5వేల చొప్పున ఆర్థిక సాయం అందజేస్తూ వారికి చేయూత అందజేయడం జరుగుతుందన్నారు. 2023 -24 సంవత్సరానికి సంబంధించి కర్నూలు జిల్లాలో ఉన్న 135 మంది జూనియర్ న్యాయవాదులకు ఆరు నెలలకు గాను నెలకు రూ.5వేలు చొప్పున ఆరు నెలలకు రూ.30వేలు రెండవ విడత స్టైఫండ్ నగదును అందజేయడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న ఈ నగదు మొత్తాన్ని జూనియర్ న్యాయవాదులు సరైన రీతిలో సద్వినియోగం చేసుకోవడంతో పాటు న్యాయవృత్తిలో రాణించేందుకు గాను ఉన్న పరీక్షలకు సిద్ధం అయ్యేలా అవసరమైన పుస్తకాలను కొనుగోలు చేసుకొని సదరు నగదును వినియోగించుకోవాలని జూనియర్ న్యాయవాదులకు జిల్లా కలెక్టర్ సూచించారు.కలెక్టర్ డా.జి.సృజన, నగర మేయర్ బివై.రామయ్య, కర్నూలు శాసనసభ్యులు హాఫీజ్ ఖాన్ రూ.40.50లక్షల మెగా చెక్కును జూనియర్ న్యాయ వాదులకు అందించారు. సీనియర్ న్యాయ వాదులు సూర్యనారాయణ రెడ్డి, షాషవలి, డిఎల్డిఓ బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# వలసలు నివారించడంలో ప్రభుత్వ వైఫల్యం

**కరువు సహాయక చర్యలు చేపట్టాలి**
**సీపీఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య**

**విశాలాంధ్ర - ఎమ్మిగనూరు :** జిల్లాలలో వలసలు అధికమైనయని,తక్షణమే వలసలు నివారించి, కరువు సహాయక చర్యలు చేపట్టాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య తెలిపారు. అనంతరం సిపిఐ కార్యాలయంలో సిపిఐ నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఈ సమావేశానికి సిపిఐ సీనియర్ నాయకులు బి.బజారి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్లో సరైన వర్షాలు రాక రైతులు వేసిన పంటలు మొత్తం కూడా ఎండిపోయి రైతులు అప్పుల పాలు కావడం జరిగిందని, ప్రభుత్వం కర్నూలు జిల్లాలో 24 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించినప్పటికీ కరువు సహాయక చర్యలు చేపట్టకపోవడంతో కర్నూలు జిల్లాలో దాదాపు 60000 పై చిలుకు కుటుంబాలు పైబడి ఇతర పట్టణాలకు వలసలు వెళుతున్నారని, వలసలు నివారించడంలో ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందిందని, కాబట్టి తక్షణమే వలసల ను నివారించి కరువు మండలాలలో కరువు సహాయక చర్యలు చేపట్టి రైతు కుటుంబాలను ఆదుకోవాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. డిసెంబర్ 18,19 తేదీలలో ఎమ్మిగనూరు పట్టణంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కర్నూలు జిల్లా 10,వ మహాసభలు నిర్వహించుకోవడం జరుగుతుందని ఈ మహాసభలో రైతులు ఎదుర్కొన్న సమస్యల పైన చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందించడం జరుగుతుందని ఈ మహాసభల విజయవంతం కోసం జిల్లా నలుమూల నుండి రైతులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మునెప్ప మాట్లాడుతూ పశ్చిమ ప్రాంతంలో నిత్యం వలసలు తాండవం చేస్తున్నాయని ఈ ప్రాంత ప్రజా ప్రతినిధులు ప్రత్యేక చొరవ తీసుకుని ఆర్డీఎస్ కుడికల నిర్మాణాన్ని తక్షణమే పూర్తిచేసి రైతన్న ఆదుకోవాల్సినటువంటి బాధ్యత ఉన్నప్పటికీ ప్రజా ప్రతినిధులు స్పందించకపోవడం ఈ ప్రాంత వెనుకబడుతనానికి ఈ ప్రజాప్రతినిధులే కారణమని వారు తెలిపారు.కాబట్టి కర్నూలు జిల్లాలో ఉన్న పెండింగ్ ప్రాజెక్టుల పై రైతు సంఘం మహాసభలో తీర్మానాలు చేసి భవిష్యత్ కార్యాచరణ ప్రకటించడం జరుగుతుందని,జిల్లా మహాసభలకు పెద్ద ఎత్తున రైతులు పాల్గొనాలని ఆయన తెలిపారు.ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పంపాన గౌడు,సిపిఐ పట్టణ కార్యదర్శి జి.రంగన్న,మంత్రాలయం నియోజవర్గ నాయకులు భాస్కర్ యాదవ్, రైతు సంఘం నియోజవర్గ అధ్యక్ష కార్యదర్శులు మాలిక్,శాంతప్ప, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి షాబీర్, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి విజయేంద్ర, థామస్, సీపీఐ ఎమ్మిగనూరు మండల కార్యదర్శి బి.టి చిన్నన్న, మండల సహాయ కార్యదర్శి రాజీవ్ నందవరం మండల కార్యదర్శిగిడ్డయ్య,ఏఐటీయూసీ తాలూకా అధ్యక్ష కార్యదర్శులు వీరేశ్,తిమ్మ గురుడు,సిపిఐ ప్రజాసంఘాల నాయకులు దాదావలి, మల్లికార్జున గౌడ్,కాజా ఇస్మాయిల్,అంజని, నరసింహులు,సుంకన్న, ఉరుకుందు,రాము, రహిమాన్, ఇస్మాయిల్, తదితరులు పాల్గొన్నారు.

# కోడి బొచ్చును వదలని మున్సిపల్ అధికారులు

**విశాలాంధ్ర - కర్నూలు సిటీ :** నగరకార్పొరేషన్ అధికారులు చికెన్ షాప్ యజమానుల కడుపు కొడుతున్నారని సీపీఐ నగర కార్యదర్శి పీ రామకృ ష్ణారెడ్డి విమర్శించారు. సోమవారం నగరంలోని చికెన్ షాప్ యజమానుల అసోసియేషన్ సీపీఐ అనుబంధం ఆధ్వర్యంలో కర్నూల్ మున్సిపల్ కార్పొ రేషన్ కార్యాలయం ముందు ధర్నాచేయడం జరిగింది. ఈ ధర్నా కార్యక్ర మానికి సీపీఐ నగర సహాయ కార్యదర్శి డి.శ్రీనివాసరావు అధ్యక్షతన వహిం చారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి చికెన్ షాప్ యజమానుల అసోసియేషన్ కన్వీనర్ వీరేష్, కో కన్వీనర్ పి.రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ షాపు యజమానులు కోడి కొనుగోలు సందర్భంగా కేజీలు రూ,120 నుంచి రూ 150 దాకా వెచ్చించి కొనుగోలు చేస్తుంటారు. చికెన్ వినియోగదారులకు కోడిని కోసి దాంట్లో ఉన్న వేస్టేజ్ నీ అయినా కాళ్లు ,ప్రేగులు ,బొచ్చుని, వేరుచేసి ప్రైవేటు వ్యక్తులకు కేజీ 20 నుండి 30 దాకా అమ్ముకునే వాళ్ళు యజమానుల కడుపు కొడుతూ మున్సిపల్ అధికారులు కమిషనర్ కనీసం షాపు యజమానులతో మాట్లాడకుండా చర్చించకుండా చికెన్ వేస్టేజీ నీ టెండర్ పిలిసి వైసీపీ కార్పొరేటర్కి ఈ టెండర్ అప్పజెప్పడం చాలా దారుణమన్నారు. చివరకు వైసీపీ ప్రభుత్వంకి కోడి పై వచ్చిన బొచ్చు కూడా తక్కువ వచ్చిందని ఇలాంటి చెత్త ప్రభుత్వాన్ని బొచ్చు ప్రభుత్వాన్ని 2024 లో కర్నూలు నగరంలోని తుంగభద్ర నదిలో కలపాలన్నారు. ఇలాంటి విధానాలు కొనసాగితే ఈ రాష్ట్ర ప్రభుత్వానికి కర్నూలు నగర వైసీపీ కార్పొరేటర్లకు ప్రజలు తగిన బుద్ధి చెబుతారని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు .షాపు యజమానులు నీటి పన్ను ,ఆస్తి పన్ను ,చెత్త పన్ను ,కరెంటు బిల్లులో సక్రమంగా చెల్లిస్తూ మున్సిపాలిటీ వారికి ఎలాంటి పని లేకుండా వేస్టేజ్ను ఎక్కడ పడవేయకుండగా జాగ్రత్తలు తీసుకుంటున్నారన్నారు. కానీ మున్సిపల్ అధికారులు చికెన్ షాప్ యజమానులు కడుపు కొట్టే విధంగా టెండర్లు పిలిచి ఒక్క రూపాయి కూడా చికెన్ షాప్ యజమానులకు ఇవ్వకుండా చికెన్ వేస్టేజ్ ని దౌర్జన్యంగా టెండర్ వేసిన వైసీపీ కార్పొరేటర్లు తరలించడం చాలా దురదృష్టకరమన్నారు.తక్షణమే టెండర్ రద్దుచేసి పాత విధానాన్ని కొనసాగించేదాకా చికెన్ షాప్ యజమానుల అసోసియేషన్ సీపీఐ ఆధ్వర్యంలో ఆందోళన కొనసాగిస్తూనే ఉంటామని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు .ఈ ధర్నా కార్యక్రమంలో సీపీఐ నగర కార్యవర్గ సభ్యులు నాగరాజు ,భాష ,మరియు కమిటీ మెంబర్స్ మల్లికార్జున ,ఖాజా,దస్తగిరి ,మల్లికార్జున, రజాక్, ప్రెస్ చికెన్ కాజా ,పెద్ద ఎత్తున చికెన్ షాప్ యజమానులు పాల్గొన్నారు.

# కార్మికులకు శాపంగా మారిన జీవో 17 ను రద్దు చేయాలి

**విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు :** రాష్ట్రవ్యాప్తంగా భవన నిర్మాణకార్మికులుబోర్డు నిర్వీర్యం చేసి కార్మికులు సంక్షేమ పథకాలు తుట్లు పొడిచిన జగన్ ప్రభుత్వానికి రానున్న ఎన్నికల్లో కార్మికులు తగిన గుణపాఠం చెప్తారని ఏఐటీయూసీ నాయకులు హెచ్చరించారు. సోమవారం కర్నూల్ కలెక్టరేట్ ముందు వినుత రీతులు గొంతులకు ఉరితాలు వేసుకొని నిరసన తెలియచేశారు. ఈ ధర్నా కార్యక్రమానికి భవన నిర్మాణ కార్మిక సంఘం నగర కార్యదర్శి నల్లన్న అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏఐటీయూసీ నగర కార్యదర్శి జి చంద్రశేఖర్, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి డి సి రెహమాన్ లు ధర్నా నుద్దేశించి మాట్లాడుతూ 2019లో అధికారంలోకి జగన్మోహన్ రెడ్డి వచ్చాక భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డులో 450 కోట్లు నవరత్నాలకు వాడుకొని కార్మికులను అన్యాయం చేశారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 17 ద్వారా కార్మికులకు ద్రోహం చేశారని విమర్శించారు.జగన్మోహన్ రెడ్డి తండ్రి పెట్టిన పథకానికి తూట్లు పొడిచి రాష్ట్రంలో 50 లక్షల మంది కార్మికుల కడుపులు కొడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దశాబ్దాల తరబడి ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న భవన నిర్మాణ కార్మిక సంక్షేమ చట్టం 1996 దేశవ్యాప్తంగా అమలపుతున్నా రాష్ట్రంలో జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గర నుంచి బోర్డును నిర్వీర్యం చేశారన్నారు. కార్మికుల నుంచి సంక్షేమ బోర్డులో సభ్యత్వం పేరుతో, భవన నిర్మాణ యజమానుల నుంచి సెస్ పేరుతో వసూలు చేస్తున్న వేల కోట్ల నిధులను జీవో నంబర్ 17 ద్వారా ప్రభుత్వం సంక్షేమ పథకాలకు, ఇతర ప్రయోజనాలకు మళ్లించుకుంటున్న జగన్ ప్రభుత్వం కష్టజీవుల పక్షపాతినని చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. 2018 నుంచి ఇప్పటి వరకు పెండింగ్లో ఉన్న సుమారు 53 వేల క్లెయిమ్ డబ్బులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం దారి మళ్లించిన రూ.1,200 కోట్ల సంక్షేమ బోర్డు నిధులను వెంటనే బోర్డుకు జాను వేయాలని, సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం కార్మిక నిధులను వారి ప్రయోజన కోసం ఖర్చు పెట్టాలని డిమాండ్ చేశారు .కార్మికులకు సంక్షేమ బోర్డు నిధులు ఇవ్వకపోతే రాష్ట్ర వ్యాప్తంగా కార్మికుల కలుపుకొని ఈ ప్రభుత్వం పైన పెద్ద ఎత్తున ఆందోళనకు సిద్ధమైతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ డిప్యూటీ కార్యదర్శి టి.రామాంజనేయులు ,ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఈశ్వర్, అధ్యక్ష కార్యదర్శులు రాము, కృష్ణారెడ్డి,జయరాంరెడ్డి ,భవన నిర్మాణ కార్మికులు జిల్లా అధ్యక్షులు నాగమద్దయ్య, కృష్ణ ,అమీనమ్మ, ధరన్న, బతుకన్న,నాగరాజు, శ్రీను ,మధు ,శివుడు ,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## స్పందన అర్జీలను పరిష్కరించాలి

**విశాలాంధ్ర - కర్నూలు సిటీ :** స్పందన కార్యక్ర మంలో సమస్యలపై ప్రజలు ఇచ్చిన అర్జీల ను క్షేత్ర స్థాయిలో పరిశీలించి తక్షణమే వాటిని పరిష్కరిం చాలని కమిషనర్ ఏ.భార్గవతేజ ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం కర్నూల్ నగరపాలక సంస్థ సమావేశ భవనంలో ఏర్పాటుచేసిన స్పందన కార్యక్రమంలో కమిషనర్ ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. శ్రీనివాస నగర్, గౌడ్ కాలనీ నుంచి చెన్నమ్మ సర్కిల్ కి వెళ్ళే రహదారిలో సి.సి రోడ్డు నిర్మాణం,మాలగేరి, మునిస్వామి నగర్ కి వెళ్ళే డ్రైనేజీ నీటిని కే.సి కెనాల్ పక్క డ్రైనేజీకి అనుసంధానించాలని,పార్థసారధి నగర్ ఖాళీ స్థలముల నందు వ్యర్థములు, తుమ్మ చెట్ల వల్ల దోమలు, కుక్కలు, పందుల బెడద అధికంగా ఉందని, సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని, అశోక్ నగర్ లో మురుగు నీటి కాలువ చాలా చిన్నదిగా ఉందని, క్రొత్త కాలువ నిర్మాణం చేపట్టాలని,బంగారుపేట మున్సిపల్ స్కూలు వెనక మురుగు నీటి కాలువ నిర్మాణం చేపట్టాలని,సోమిశెట్టి నగర్ లో త్రాగు నీటి సరఫరా సమయం పొడిగించాలని,పాత కర్నూలు కి చెందిన అనీస్ ఖాతూన్ టిడ్కో గృహము కొరకు చెల్లించిన డబ్బును తిరిగి వాపస్ ఇవ్వాలని, కృష్ణారెడ్డి నగర్ లో రోడ్లు, కాలువల నిర్మాణం చేపట్టాలని పలువురు అర్జీలు అందించినట్లు కమీషనర్ చెప్పారు. కార్యక్రమంలో ఎస్.ఈ. వేణుగోపాల్,డిప్యూటీ సిటీ ప్లానర్ మోహన్ కుమార్,డి.ఈ.ఈ.రవి ప్రకాష్,ఏ.ఈ.జనార్ధన్, ఎం.హెచ్.వో.విశ్వేశ్వర రెడ్డి,మేనేజర్ చిన్న రాముడు సిబ్బంది పాల్గొన్నారు.

## ఈవో గా బాధ్యతలు స్వీకరించిన ఆంజనేయులు

**విశాలాంధ్ర - కౌతాళం :** జిల్లాలో ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రమైన ఉరుకుంద ఈరన్న స్వామి కార్యనిర్మాణ అధికారిగా ఆంజనేయులు బాధ్యతలను సోమవారం స్వీకరించారు. ఈ సందర్భంగా ఉరుకుంద ట్రస్ట్ బోర్డ్ కమిటీ చైర్మన్ నాగరాజుగౌడ్ ,కార్యాలయ సిబ్బంది, అర్చకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఈవో ఆంజనేయులు మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి కోసం కృషి చేస్తానని అలాగే సమస్యలను పరిష్కరించే విధంగా తన వంతు చర్యలు తీసుకుంటానని తెలిపారు. స్వామికి విరాళం : ఉరుకుంద ఈరన్న స్వామికి జీర్ణోధారణ కార్యక్రమానికి గాను కర్ణాటక వాసులు బళ్ళారి పట్టణానికి చెందిన వీరేష్ మరియు కుటుంబ సభ్యులు 80 వేల నగదును కార్యాలయ సిబ్బందికి అందజేశారు. ఈ సందర్భంగా వీరేష్ కుటుంబ సభ్యులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కార్యాలయ సిబ్బంది దాతలకు శాలువాతో సన్మానించి స్వామివారి జ్ఞాపికను అందజేశారు.

## ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం

**విశాలాంధ్ర - ఆదోని రూరల్ :** ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించే దిశలో పోరాటాలు చేసి పరిష్కరించే దిశలో కృషి చేస్తున్న ఏకైక ఉపాధ్యాయ సంఘం ఎస్టీయు ఉపాధ్యాయ సంఘం ఒక్కటేనని ఎస్టీయు పట్టణ అధ్యక్ష,కార్యదర్శులు రవికుమార్,భీమరాజు తెలియజేశారు. కర్నూలు నగరంలో సలాం ఖాన్ ఎస్టీ భవన్లో జరిగిన ఎస్టియు జిల్లా వార్షిక కార్యవర్గ సమావేశంలో ఏర్పాటు చేసిన నూతన కమిటీలో ఆదోని పట్టణం నుంచి రాష్ట్ర కౌన్సిలర్ లుగా లోక్యనాయక్,వీరచంద్ర యాదవ్,జిల్లా ఉపాధ్యక్షుడిగా రమేష్ నాయుడుతో పాటు జిల్లా కార్యదర్శి కళ్యాణి ఎన్నిక కావడం పట్ల ఎస్టీయు ఆదోని పట్టణ సమితి హర్షం వ్యక్తం చేస్తున్నట్లు సోమవారం ప్రకటన ద్వారా చెప్పుకొచ్చారు. అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ రాష్ట్ర ఉపాధ్యాయ ఉద్యోగ ఫైన్షనర్స్ సమస్యల సాధనకు సూసైడ్ పరిష్కారం కాదని రాబోవు ఎన్నికల్లో వైసీపీ పార్టీకి గుణపాఠం చెప్పేందుకు సన్నద్ధం కావాలన్నారు. అనంతపురం జిల్లా ఉపాధ్యాయుడు మల్లేష్ త్వరగా కోలుకోవాలని వారు ఆకర్షించారు.ఎన్నికల ముందు సిపిఎస్ రద్దుచేసి ఓపిఎస్ ఇస్తామని మెరుగైన, పిఆర్సి సకాలంలో డిఎ లు చెల్లిస్తామని, ఏం మాత్రం బకాయిలు ఉండవని ఉద్యోగాల ఫ్రెండ్లీ ప్రభుత్వం రాబోతుందనే ఎన్నో హామీలు ఇచ్చిన విషయాన్ని సీఎం జగన్ మరిచారా అంటూ విమర్శించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి నెరవేరకపోగా సకాలంలో జీతాలు పెన్షన్లు చెల్లించలేని పక్షంలో వైసిపి ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని మండిపడ్డారు. ఉద్యోగులు ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించి న్యాయం చేయాలని, లేనిపక్షంలో రాబోయే శాసనసభ,ఎన్నికల్లో గుణపాఠంతప్పదని హెచ్చరించారు.

## విద్యుత్ ఉద్యోగులుగా గుర్తించాలి

**విశాలాంధ్ర - పత్తికొండ :** ఎనర్జీ అసిస్టెంట్, సెక్రటరీలను విద్యుత్ ఉద్యోగులుగా గుర్తించి, పాత సర్వీస్ రూల్స్ అమలు చేయాలని సచివాలయ ఎంప్లాయిస్ 05 యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి పరమేష్ డిమాండ్ చేశారు. సోమవారం ఆంధ్రప్రదేశ్ గ్రామ వార్డు సచివాలయ ఎనర్జీ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎంపీడీవో కవితకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎనర్జీ అసిస్టెంట్లు గ్రామ వార్డు పరిధిలో వాటర్ వర్క్స్, స్ట్రీట్ లైట్స్, విద్యుత్ సంబంధించి ఫిర్యాదులు వచ్చినట్లయితే వాటిని విద్యుత్ అధికారుల దృష్టికి తీసుకువచ్చి సమన్వయంతో పరిష్కరించాల్సిన బాధ్యత ఉంటుందన్నారు. సచివాలయ జాబ్ చార్ట్ ప్రకారం విధులు, బాధ్యతలు నిర్వర్తించాల్సి ఉన్నప్పటికీ విద్యుత్ అధికారులు మాత్రం మేమే జీతాలు చెల్లించేది అంటూ విద్యుత్ ఉద్యోగులు చేసే ప్రతి పనిని ఎనర్జీ అసిస్టెంట్, సెక్రటరీ లతో చేయిస్తూ మానసిక క్షోభకు గురి చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ ఉద్యోగుల బెదిరింపు ధోరణి తో మానసిక ఒత్తిడికి గురై రాష్ట్రవ్యాప్తంగా 130 మందికి పైగా ఎనర్జీ అసిస్టెంట్, సెక్రటరీలు ప్రాణాలు కోల్పోయారని మరో 300 మందికి పైబడి విద్యుత్ ప్రమాదాలలో శరీరం కాలిపోవడం అంగవైకల్యానికి గురి కావడం జరిగిందన్నారు. విద్యుత్ ప్రమాదంలోమృతి చెందిన కుటుంబాలకు 50 లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దేవనకొండ, తుగ్గలి, పత్తికొండ మండలాల ఎనర్జీ అసిస్టెంట్, సెక్రటరీలు రామాంజనేయులు, ఓబుల పతి చౌదరి, రాముడు,షేక్షావలి, నాగరాజు నాయక్, లాలు, కుళ్లాయప్ప, శివ, రంజాన్, షఫీ, చంద్రమోహన్, రామచంద్ర, దస్తగిరి, ఇలియాస్ పాల్గొన్నారు.

## ఏపీ మున్సిపల్ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

**విశాలాంధ్ర - ఎమ్మిగనూరు :** మున్సిపల్ వర్కర్స్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఏఐటీయూసీ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం ఏఐటీయూసీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర సమితి పిలుపు మేరకు ఎమ్మిగనూరులో మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ గంగారెడ్డికి సమ్మె నోటీస్ అందజేయడం జరిగింది. అనంతరం ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ మునెప్ప, తాలూకా కార్యదర్శి తిమ్మ గురుడు మాట్లాడుతూ రాష్ట్రంలోని వివిధ మున్సిపల్ కార్పొరేషన్ నగర పంచాయతీల లో పనిచేస్తున్నటువంటి ఔట్సోర్సింగ్ మరియు పర్మినెంట్ పారిశుధ్య ఇంజనీరింగ్ విభాగంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కార్మికులు, స్కూల్ స్వీపర్సు డ్రైవర్స్ టాయిలెట్ వర్కర్స్ సమస్యల పరిష్కారానికై ఈ నెల 27 వ తారీఖున రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మున్సిపాలిటీలన్నీ సమ్మెలోకి పోవడం జరుగుతుందన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వము మున్సిపల్ రంగంలో ఔట్సోర్సింగ్ లో పనిచేస్తున్న పారిశుద్ధ కార్మికులను పర్మినెంట్ చేయాలని,కనీస వేతనం 26వేల రూపాయలు ఇవ్వాలని, చనిపోయిన వారి కుటుంబంలో 60 సంవత్సరములు దాటిన వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ తాలూకా అధ్యక్షులు వీరేష్,బజారి, దాదావలి, ఎల్లప్ప, శాంతప్ప, కాజా, సుంకన్న, ఇస్మాయిల్, ముక్తార్, ఆనంద్,విక్రం, పాల్గొన్నారు.

# కోడుమూరులో యువకుడి హత్య

**సంఘటన స్థలాన్ని పరిశీలించిన డిఎస్పి విజయ శేఖర్**

**విశాలాంధ్ర - కోడుమూరు :** నియోజకవర్గ కేంద్రమైన కోడుమూరు పట్టణంలో ఆదివారం రాత్రి బోయ రవి(24) అనే యువకుడు హత్యకు గురైన సంఘటన చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. పట్టణానికి చెందిన బోయ బజారప్ప కుమారుడు బోయ రవి భవన నిర్మాణ కార్మికుడిగా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. భవన నిర్మాణం కార్మికులుగా పనిచేస్తున్న శివ,అశోక్ ల తోపాటు మరికొందరితో ఆదివారం రాత్రి భవన నిర్మాణ పనుల విషయంలో బోయ రవితో ఘర్షణ పడ్డారు. అప్పటికే మద్యం మత్తులో ఉన్న వారి మధ్య గొడవ చెలరేగి రవిని కత్తితో పొడిచి హత్య చేసి నిందితులు అందరూ పరారయ్యారు. విషయం తెలుసుకున్న వెంటనే కుటుంబ సభ్యులు అక్కడికి చేరుకొని జరిగిన సంఘటనపై కోపోద్రికులై రోడ్డుపై ఆందోళన చేశారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘ చేరుకొని అందరిని చెదరగొట్టారు.మృతుడు బోయ రవిని స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించారు.బోయ బజారప్ప ఫిర్యాదు మేరకు నిందితులు శివ,అశోక్ మరికొందరిపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ మన్సురుద్దీన్ తెలిపారు. నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టిన చేపట్టినట్లు తెలిపారు. హత్య చేసిన శివ, అశోక్ మరికొందరిని త్వర లోనే అరెస్టు చేసి పట్టుకుంటామని తెలియజేశారు.

**హత్యపై ఆరాతీసిన డిఎస్పి విజయశేఖర్ :** కోడుమూరు పట్టణంలో ఆదివారం రాత్రి కోట్ల సర్కిల్ వద్ద జరిగిన బోయ రవి హత్య జరిగిన సంఘటన స్థలాన్ని పరిశీలించారు.హత్యపై ఆరా తీసి ఘటనకు సంబంధించిన అన్ని విషయాలను డిఎస్పీ విజయశేఖర్ సోమవారం సిఐ మన్సురుద్దీన్ అడిగి తెలుసుకున్నారు.

# స్మశాన వాటికను కాపాడండి

**దశాబ్దాల తర్వాత స్మశానాన్ని అడ్డుకుంటున్న డిప్యూటీ మేయర్ కుటుంబికులు**

**అధికారం అడ్డుపెట్టుకొని స్మశానా వాటిక కబ్జా**

**మృతదేహాలను ఎక్కడ తరలించాలో అర్థం కాని స్థితిలో ప్రజలు**

**విశాలాంధ్ర - కల్లూరు :** పెద్దపాడు గ్రామానికి చెందిన అధికార పార్టీకి చెందిన ఒక సీనియర్ నాయకుడు నాగలాపురం గ్రామానికి చెందిన స్మశానం వాటిక భూమిని కబ్జా గురిచేసి మృతదేహాలను పూడ్చకుండా తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని మహిళలు ఆరోపించారు. ఈ మేరకు సోమవారం కల్లూరు తహశీల్దార్ కార్యాలయం ఆవరణంలో అయ్యవారి నాగలాపురానికి చెందిన గ్రామ మహిళలు పెద్ద ఎత్తున కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పెద్దపాడు గ్రామానికి మజర గ్రామమైన అయ్యవారి నాగలాపురం గ్రామ ప్రజల అవసర నిమిత్తం పెద్దపాడు గ్రామానికి చెందిన హుస్సేన్ అమ్మ, అవ్వ ,సర్వే నెంబర్లు 81, 84/2 రెండు సర్వే నెంబర్లలో కొంత భూమిని స్మశాన వాటిక కోసం కేటాయించారు. నాటి నుండి నేటి వరకు గ్రామంలో ఎవరైనా మృతి చెందితే వారి మృతదేహాలను అక్కడ దశాబ్దాల కాలం నుండి దహన సంస్కరణలు చేయడం జరుగుతుందని తెలిపారు. గత కొంతకాలంగా భూములకు భారీగా రేట్లు పెరగడంతో ఆ స్థలం మాది అంటూ కర్నూల్ నగరపాలక డిప్యూటీ మేయర్ గా ఉన్న వారి కుటుంబికులు శ్రీధర్ రెడ్డి, ఆయన సోదరుడు సురేష్ రెడ్డిలు స్మశాన వాటికను కబ్జా చేయాలని కుట్రలు పన్నుతున్నారని మండిపడ్డారు. పెద్దపాడు గ్రామ సమీపంలో ప్రభుత్వ భూమి కేటాయించి అక్కడ దహన సంస్కారాలు చేయాలని తెలియజేస్తున్నారన్నారు. ప్రస్తుతం గ్రామంలో మృతి చెందిన వ్యక్తి శవాన్ని వారు కొత్తగా చూపిన స్మశాన వాటికకు తీసుకెళ్లగా మార్గమధ్యలోనే పెద్దపాడు గ్రామానికి చెందిన ప్రజలు అడ్డుకొని మీరు యధావిధిగా పాత స్మశానం లోనే దహన సంస్కారాలు చేసుకోవాలని మా గ్రామం గుండా మృతదేహాలను తీసుకెళ్లనివ్వమని అడ్డుకొని తీవ్ర ఇబ్బందుల గురి చేస్తున్నారని మహిళలు వాపోయారు. దశాబ్దాల పాటు ఉన్న స్మశాన వాటికను అధికార పార్టీకి చెందిన ఒక కుటుంబం కబ్జా చేస్తే కిలోమీటర్ల మేర మృతదేహాలను తీసుకెళ్లడం మా గ్రామానికి మంచిది కాదని మా గ్రామానికి అరిష్టం జరిగితే తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని పెద్దపాడు గ్రామానికి చెందిన ప్రజలు మృతదేహాలను అడ్డుకోవడం బాధాకరంగా ఉందని పేర్కొంటున్నారు. అధికార దాహంతో పెద్దపాడు గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు ప్రజలకు అండగా ఉండాల్సింది పోయి వారి స్వలాభం కోసం దశాబ్దాల పాటు ఉన్న స్మశాన వాటికను కబ్జా చేసుకోవాలని చూడడం దారుణంగా ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి మా గ్రామానికి ఉన్న పాత స్మశాన వాటికలో యధావిధిగా దహన సంస్కారాలు చేసేలా చూడాలని కబ్జా చేయాలనుకునే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ధర్నాలు చేపడతామని హెచ్చరించారు. తహశీల్దారు గ్రామానికి వచ్చి స్థలాన్ని పరిశీలించి న్యాయం చేస్తామని హామీ ఇచ్చినట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాగలాపురం గ్రామానికి చెందిన నాగ సుబ్బారెడ్డి, రుక్మానందరెడ్డి, మహిళలు చిట్టెమ్మ ,లింగమ్మ, మారెమ్మ, లక్ష్మీదేవి, వెంకట రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రాభివృద్ధి వైసీపీతోనే సాధ్యం

**విశాలాంధ్ర - పెద్దకడబూరు :** రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తోనే సాధ్యమని వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పురుషోత్తం రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని కంబదహాల్ గ్రామంలో రాష్ట్రానికి జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు ఇంటింటికి తిరుగుతూ వైసీపీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు గురించి వివరించారు. వైసీపీ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలను అందించడమే లక్ష్యంగా పని చేస్తున్నారని కొనియాడారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని,ఎమ్మెల్యేగా బాలనాగిరెడ్డిని నాల్గోసారి గెలిపించుకునేందుకు ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం ప్రాథమికోన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దస్తగిరి, నాయకులు వరస్వామి, నర్సింహులు, వెంకటేశ్, బుడ్డన్న, పరమేష్, రంగస్వామి, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, వాలంటీర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉరుకుంద ఈవోగా రామాంజనేయులు

**విశాలాంధ్ర - కౌతాళం :** ఉరుకుంద ఈరన్న (నరసింహ) స్వామి ఆలయ ఈవోగా రామాంజనేయులు సోమవారం బాధ్యతలు తీసుకున్నారు. వారు మాట్లాడుతూ దేవాలయాన్ని అందరి సహాయ సహకా రాలతో అన్ని విధాల అభివృద్ధి చేస్తానని భక్తులకు అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాలక మండలి చైర్మన్ నాగరాజుగౌడ్, పాలక మండలి సభ్యులు, అర్చకులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## నాగేంద్రప్ప ఎన్నిక పట్ల హర్షం

**విశాలాంధ్ర - ఆస్పరి :** కర్నూలు జిల్లా ఎస్టీయూ జిల్లా అసోసియేషన్ ప్రెసిడెంట్గా శంకరబండ ప్రధానోపాధ్యాయులు నాగేంద్రప్ప ఎంపిక పట్ల ఎస్టీయూ మండల అధ్యక్ష, కార్యదర్శులు రామాంజని,మురళీకృష్ణ, ఆర్థిక కార్యదర్శి నాగరాజు, జిల్లా కౌన్సిలర్లు శ్రీనివాసులు,జ్యోతి మూర్తి, పెద్దయ్యలు ఆదివారం హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఎంపీపీ మెయిన్ స్కూల్ ఆవరణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాటాడుతూ కర్నూలులోని ఎస్టీయూ సలాం ఖాన్ భవన్లో జరిగిన 77వ వార్షిక ఎస్టీయూ జిల్లా కౌన్సిల్ సమావేశంలో నాగేంద్రప్పను స్టేట్ కౌన్సిలర్ గా యల్లప్పను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారని తెలిపారు. ప్రధా నోపాధ్యాయులు నాగేంద్రప్ప గతంలో జిల్లా ఎస్టీయూ కార్యదర్శిగా పనిచేశారన్నారు.

విశాలాంధ్ర కర్నూలు/నంద్యాల
www.visalaandra.com
కర్నూలు, మంగళవారం 12, డిసెంబర్ 2023



## సినిమా థియేటర్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

**విశాలాంధ్ర– నందికొట్కూరు :** నందికొట్కూరు పట్టణంలోని సినిమా థియేటర్ యాజమాన్యాలు నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని పిడిఎస్యు జిల్లా ఉపాధ్యక్షులు పి. మగ్రిస్వామి, నాయకులు నాగార్జునసోమవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయం నందు స్పందన కార్యక్రమంలో తాసిల్దార్ రాజశేఖర్ బాబుకు సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ పట్టణంలోని సినిమా థియేటర్లైన శాంతి, శివశంకర, మినీ అప్సర, శ్రీరామ, శ్రీకృష్ణ, మొదలైన టాకీస్ లో ప్రభుత్వ నిబంధనలను గాలికి వదిలేసి నిబంధానలను ఉల్లంఘిస్తూ వాహనాల పార్కింగ్‌లకు ఎలాంటి రుసుము చెల్లించకూడదని ప్రభుత్వ నిబంధనలు ఉన్నప్పటికీ సినిమా థియేటర్ యాజమాన్యాలు పెడచెవిన పెట్టి అలాగే బయట నుండి తినుబండారాలను లోపలికి అనుమతించకుండా అక్కడే తినుబండారాలు, కూల్ డ్రింక్స్ ఎమ్మార్పీ రేట్ల కంటే మూడింతలు రేట్లు వసూలు చేస్తూ ప్రజలు కొనలేని విధంగా పీడించి విక్రయిస్తున్నారన్నారు. అదే విధంగా టికెట్లు కొత్త సినిమాలు విడుదల అయినప్పుడు అధిక రేట్లకు అమ్మతు , చిన్న పిల్లలకు ఫుల్ టికెట్ రేట్లు

వసూలు చేస్తున్నారన్నారు. థియేటర్లో ఏసి రేటుతో టికెట్ వసూలు చేస్తూ ఏసిని వదలకుండా ప్రజలనుమోసం చేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ మండి పడ్డారు. ఇలా అన్ని విధాల ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా ప్రజలకు నష్టంకలిగించే విధంగా వ్యవహరిస్తున్న సినిమా థియేటర్ల యాజమాన్యాలపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని తాసిల్దార్‌ను కోరమన్నారు. స్పందించిన తాసిల్దార్ సినిమా థియేటర్లలో ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘిస్తే ఎవరైనా సరే సహించబోయేది లేదని శాఖ పరమైన చర్యలు కచ్చితంగా తీసుకుంటామని తెలియజేశారన్నారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు డివిజన్ నాయకులు విక్రమ్ రాజు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలి

**విశాలాంధ్ర – డోన్:** మున్సిపల్ కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఏఐటీయూసీ జిల్లా కార్య నిర్వాహక అధ్యక్షులు లక్ష్మీనారాయణ,నియోజకవర్గ కార్యదర్శి అబ్బాస్‌లు డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదురుగా ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపల్ రంగంలో ఔట్సోర్సింగ్‌లో పనిచేస్తున్న పారిశుద్ధ, ఇంజనీరింగ్ విభాగంలో ఉద్యోగ, కార్మికులను, డ్రైవర్లను, అండర్ డ్రైనేజీ కార్మికులను, పార్కు వర్కర్లను, స్వీపర్లను పర్మినెంట్ చేయాలని వారి డిమాండ్ చేశారు. అవుట్సోర్సింగ్ ఉద్యోగ కార్మికులకు పర్మినెంట్ చేసి ధరలకు అనుగుణంగా కనీస వేతనం 26 వేల రూపాయలను తక్షణమే చెల్లించాలని కోరారు. పర్మినెంట్ పారిశుద్ధ్య మరియు ఇంజనీరింగ్ కార్మికులకు జీపిఎఫ్ ఖాతాలు సాంకేతిక సమస్యలు ఉన్నాయంటూ ప్రభుత్వం వాయిదాలు వేయకుండా సత్వరమే జీపిఎస్ ఖాతాలను తెరవాలని వారు కోరారు. మున్సిపల్ కార్మికులకు పండుగ జాతీయసెలవు దినాలు అమలు చేయాలని మున్సిపల్ కార్మికులకు కాలనీలు ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. 62 సంవత్సరాల నుండి రిటైర్మెంట్ అయిన ఔట్సోర్సింగ్ ఉద్యోగ కార్మికులకు గ్రాడిటి చెల్లించాలని కోరారు. మున్సిపల్ సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 27వ తేదీ నుండి సమ్మెలోకి వెళ్ళనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్, యూనియన్ నాయకులు కార్మికులు పాల్గొన్నారు.

## కార్తీకమాసం సందర్భగా వనభోజన మహోత్సవం

### హాజరైన ఎమ్మెల్యే శిల్పా రవి దంపతులు

**విశాలాంధ్ర – నంద్యాల:** కార్తీక మాసం సందర్భంగా శిల్పా సేవా సమితి ఆధ్వర్యంలో ప్రథమనంది దేవస్థానం వైఎస్ఆర్ కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన కార్తీక వనభోజనాల కార్యక్రమంలో ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి, నాగిని రవి సింగిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శిల్పా రవి మాట్లాడుతూ రాజకీయాల్లోకి వచ్చినప్పటి నుండి కార్తీక మాసంలో పట్టణ మహిళలందరికీ శిల్పా సేవ సమితి ద్వారా కార్తిక వన భోజనాలు ఏర్పాటుచేయడం జరుగుతుందని, మహిళలందరూ పండగ వాతావరణంలో ఒకే చోట చేరి ఆనందాన్ని పంచుకోవడం, అదేవిధంగా మా కుటుంబ సభ్యులను వారి కుటుంబం సభ్యులుగా భావించడం ఎంతో సంతోషకరమన్నారు. సేవా సమితి ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించడమే కాకుండా అప్పుడప్పుడు మహిళలకు ఆనందాన్నిచ్చే విధంగా ఇటువంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. రాజకీయాలలో గెలుపు ఓటములకు సంబంధం లేకుండా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, కొందరు ఎలక్షన్ల సమయంలో మాత్రమే ప్రజల వద్దకు వచ్చి మాయమాటలు చెప్పడం జరుగుతుందని, ప్రజలు కూడా మంచి చేసేవారిని గుర్తుంచుకోవాలని, మా కుటుంబంపై నియోజకవర్గ ప్రజల ఆశీస్సులు ఎల్లవేళలా ఇలాగే ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మాబునిసా, మహిళా కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, వార్డు ఇన్చార్జులు, పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## మహా ధర్నాను జయప్రదం చేయండి

**విశాలాంధ్ర – కోవెలకుంట్ల :** ఈ నెల 27, 28న జరిగే మహాధర్నా జయప్రదం చేయాలని ఏఐటీయూసీ పిలుపునిచ్చింది.సోమవారం స్థానిక పట్టణంలో విలేకరుల సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ డి.శివబాలకృష్ణ మాట్లాడుతూ

ఈనెల 27 28వ తేదీల్లో విజయవాడలో జరిగే కేంద్ర కార్మిక రైతు సంఘాల మహా ధర్నాను జయప్రదం చేయాలని రైతులకు పిలుపునిచ్చారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని కార్మికులకు 26 వేల రూపాయల కనీస వేతనం ఏర్పాటు చేయాలని కౌలు రైతులకు వ్యవసాయ రుణాలు ఇవ్వాలని అలాగే రైతు బీమా పథకం వర్తింపజేయాలని రైళ్లలో ఇంతకు మునుపటిలాగా జనరల్ బోగీలు ఏర్పాటు చేయాలని తదితర అంశాల గురించి కేంద్ర ప్రభుత్వంపై జరిగే 36 గంటల దీక్షను జయప్రదం చేయడానికి కార్మికులు కర్షకులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నాయకులు రవి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనివాసులును పరామర్శించిన బీసీ

**విశాలాంధ్ర –బనగానపల్లె:** కార్యకర్తను పరామర్శించిన మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి.పట్టణంలోని తెలుగుపేటకు చెందిన జక్కు సురేష్ సోదరుడు జక్కు శ్రీనివాసులు గత కొన్ని రోజుల క్రితం రోడు ప్రమాదం లో

గాయపడగా కర్నూల్ గవర్నమెంట్ హాస్పిటల్ చికిత్స తీసుకొని ఇంటి దగ్గర విశ్రాంతి తీసుకుంటుండగా విషయం తెలుసుకుని బిసి రాజారెడ్డి వారి ఇంటికి వెళ్ళి వారిని పరామర్శించి వారి ఆరోగ్య విషయాలు అడిగి తెలుసుకొని వారికి ఏ అవసరం వచ్చినా అన్నీ విధాలుగా అధుకుంటాని హామీ ఇచ్చారు.

## అంబేద్కర్ భవనానికి స్థలం కేటాయించాలి

**విశాలాంధ్ర– నంద్యాల రూరల్ :** జిల్లా కేంద్రమైన నంద్యాల పట్టణంలో అంబేద్కర్ భవనం కొరకు స్థలం కేటాయించి భవనం నిర్మించాలని అలాగే స్టడీ సర్కిల్ డిజిటల్ లైబ్రరీ ఏర్పాటు చేయాలని ఏపీ దళిత సమైక్య రాష్ట్ర అధ్యక్షులు కొమ్ముపాలెం శ్రీనివాసులు, అన్నారు. సోమవారం స్పందన కార్యక్రమంలో కలెక్టర్ మనజీర్ జిలాని సామున్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో అన్ని వర్గాలకు రాష్ట్ర ప్రభుత్వం ఫంక్షన్‌హాల్ స్థలాలు కేటాయించిందని కానీ ఇంతవరకు షెడ్యూల్ కులాల వారికి స్థలాలు గాని భవనాలు గాని కేటాయించకపోవడం చాలా విడ్డూరంగా ఉందన్నారు. ముఖ్యంగా నంద్యాల జిల్లా ఏర్పాటై 29 మండలాలుగా విభజించారు. జిల్లాలోని అన్ని ప్రాంతాలకు చెందిన విద్యార్థులు ఇక్కడ చదువుకుంటున్నారన్నారు. అందువల్ల రాజ్యాంగ నిర్మాత అయిన అంబేద్కర్ పేరు మీద స్థలం కేటాయించి భవనం నిర్మించాలని ఆయన ఈ సందర్భంగా ప్రభుత్వ అధికారులకు విజ్ఞప్తి చేశారు. వినతిపత్రం సమర్పించిన వారిలో దళిత సమాఖ్య గోస్పాడు మండల అధ్యక్షుడు కృష్ణ, పట్టణ నాయకులు ప్రేమ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పిల్లల్ని పనిలో పెడితే కఠిన చర్యలు

**విశాలాంధ్ర –చాగలమర్రి :** గ్రామాల్లోని వ్యాపార సముదాయాలు, మెకానిక్‌షెడ్లు, జనరల్ స్టోర్స్ తదితర చెట్ల 18 ఏళ్ల లోపు పిల్లల్ని పనిలో పెట్టుకుంటే యాజమాన్యంపై కఠినచర్యలు తప్పవని జిల్లా సహాయ కార్మిక శాఖ అధికారి మురళీకృష్ణ హెచ్చరించారు. చాగలమర్రి

పట్టణంలోని ప్రధాన వ్యాపార సముదాయాలు, మెకానిక్ షెడ్లు, టిఫిన్ సెంటర్లలో సోమవారం తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 18 ఏళ్ల లోపు పిల్లల్ని పనిలో పెట్టుకుంటే అట్టి యాజమాన్యానికి రూ.50వేల జరిమానతో పాటు జైలు శిక్ష కూడా ఉంటుందన్నారు. నిర్ణీత వయస్సు వరకు పిల్లల్ని బడికి పంపాలని తెలిపారు. కార్యక్రమంలో ఎంఈవో నయామతుల్లా పాల్గొన్నారు.

## శంఖారావం సభను విజయవంతం చేయండి

**విశాలాంధ్ర –రుద్రవరం:** ఈనెల 14న నంద్యాలలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో దళిత శంఖారావం సభా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి రాజారావు తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే



భూమా అఖిలప్రియ ఆదేశాల మేరకు రాష్ట్రంలో నిత్యం దళితులపై జరుగు తు న్న దాడులు, హత్యలు, హత్యాచారాలు ధమనకాండలకు మరియు దళిత వ్యతిరేఖ నిర్ణయాలకు నిరసనగా తెలుగు దేశం పార్టీ రాష్ట్ర ఎస్సీ విభాగం ఆధ్వర్యంలో 14న గురువారం జిల్లా కేంద్రంలోని తెలుగు దేశం పార్టీ కార్యాలయం లోదళిత శంఖారావం సమావేశం నిర్వహిం చాలని పిలుపునివ్వడం జరిగిందన్నారు. కార్యక్రమమును ఎస్సీ విభా గం నందు వివిధ హెూదాలలో ఉన్న రాష్ట్ర కమిటీ సభ్యులు, పార్ల మెంటు అసెంబ్లీ మండల ఎస్సీ సెల్ కమిటీ సభ్యులు అందరూ తప్పని సరిగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## న్యాయవాదుల రిలే నిరాహార దీక్షలు

**విశాలాంధ్ర – కర్నూలు లీగల్ :** జిల్లా న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో నగరంలోని శ్రీకృష్ణదేవరాయ విగ్రహం దగ్గర రిలే నిరా హార దీక్షలు ప్రారంభించారు. ఏపీ భూ హక్కుల చట్టం 2022 , జీవో 512 ను ఉపసంహరించుకోవాలని న్యాయవాదులు గత కొద్ది రోజులు గా నిరసనలు చేస్తున్న విషయం విధితమే. సమస్య పరిష్కారం కానందున జీవో రద్దు చేసేంతవరకు పోరాడుతామంటూ న్యాయవాదులు దీక్ష శిబిరం ప్రారంభించి మొదటిరోజు రిలే నిరాహార దీక్షలో న్యాయవాదుల సంఘం ప్రధాన కార్యదర్శి సీనియర్ న్యాయవాది బాబుసాహెబ్, సోమశేఖర్ గౌడ్, వెంకటేశ్వర్లు , ఆసిఫ్ హుస్సేన్ పాల్గొన్నారు.

# కాచింతలకు పోటెత్తిన భక్తజనం

**విశాలాంధ్ర – ఆళ్లగడ్డ :** కార్తీక మాసం కడ సోమవారంను పురస్కరించుకొని ఆళ్లగడ్డ ప్రాంతంలోని శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి . ముఖ్యంగా పట్టణ శివార్లలోని వకులానది ఒడ్డున వెలసిన కాశింతల క్షేత్రం భక్తులతో పోటెత్తింది. కాచింతల కాశీవిశ్వేశ్వర స్వామి ఆలయానికి వేల సంఖ్యలో భక్తులు వచ్చి కాశీ విశ్వేశ్వర స్వామికి పూజలు చేశారు. స్వామి దర్శనానికి వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు అన్ని ఏర్పాటు చేశారు. అలాగే వకులనది లో నుండి అవతల వైపుకు అన్నదానానికి వెళ్లేందు కు భక్తులకు నీళ్లలో బారికేడ్లు నిర్మించారు. భారీగా భక్తులు తరలి రావడంతో కాచింతల క్షేత్రంలో తిరుణాల వాతావరణం నెలకొంది.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సీఐ రమేష్ బాబు ఆధ్వర్యంలో పోలీసులు పగడ్బందీ చర్యలు తీసుకున్నారు.

**ఎమ్మెల్యే గంగుల పూజలు :** పట్టణానికి సమీపంలో ఉన్న కాచింతల క్షేత్రాన్ని శాసనసభ్యులు గంగుల బిజేంద్రారెడ్డి సోమవారం దర్శించుకుని పూజలు నిర్వహిం చారు. నిర్వాహకులు రంగేశ్వర్ రెడ్డి ఆలయ మర్యాదలతో ఎమ్మెల్యేకు స్వాగతం పలికి పలికారు. కాశీ విశ్వేశ్వరుని దర్శనానికి వచ్చిన భక్తులకు మహాలక్ష్మి సంస్థల అధినేత రంగేశ్వరెడ్డి ఆధ్వర్యంలో భక్తులందరికీ అన్నదానం నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే భక్తులకు స్వయంగా వడ్డించారు. కాశీ విశ్వేశ్వర దర్శనానికి వచ్చిన భక్తులకు వినోదం కోసం నిర్వాహకులు రేలారే రేలా కార్యక్రమం ఏర్పాటు చేశారు .ఈ కార్యక్రమం అందరినీ అలరించింది.

## అలరించిన రేలారే రేలా..!

### హాజరైన ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి

## కడ సోమవారం.. భక్తజనకోటితో పోటెత్తిన యాగంటి

**విశాలాంధ్ర –బనగానపల్లె :** మండల పరిధిలోని ప్రముఖ శైవ క్షేత్రమైన యాగంటి ఉమామహేశ్వర స్వామి దేవస్థానానికి వేకువ జామునుంచే భక్తులు పోటెత్తారు. భక్తజనకోటితో యాగంటి క్రిక్కిరిసింది. ఆలయ ఈవో చంద్రశేఖర్ రెడ్డి, చైర్మన్ బుచ్చిరెడ్డిల ఆధ్వర్యంలో ఉదయం మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం, కుంకుమార్చన, సహస్ర నామవళితో ప్రత్యేక పూజలను ఆలయ ప్రధాన అర్చకులు మహేష్ శర్మ ముఖ్య అర్చకుడు సత్యనారాయణ శర్మ, సహాయ అర్చకుడు లోకనాథ్ శర్మ, దేవేందర్ శర్మ, రాఘవేంద్ర శర్మ , నిర్వహించారు. అటు పెద్ద కొనేరులో భక్తులు పుణ్యస్నానాలు చేసి పరమశివుడిని దర్శించుకున్నారు. గాలి గోపురం ఎదురుగా ఉన్న ధ్వజస్తంభం వద్ద, పేద్ద కొనేరులో మహిళలు కార్తీక దీపాలు వెలిగించి పరమశివుని దయ తమ కుటుంబంపై భక్తిప్రపత్తులతో ప్రణమిల్లారు. దూర ప్రాంతాల నుంచి యాగంటి క్షేత్రానికి తరలివచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ ఈఓ ,చైర్మన్లు, ఆలయ సిబ్బంది ఉదయం నుంచే ఆలయ ప్రాంగణంలో భక్తుల

రాకపోకలను క్రమబద్ధీకరిస్తూ క్యూ లైన్ ద్వారా వేగవంతంగా స్వామి దర్శనం చేసుకుని వెళ్లేలా చర్యలు తీసుకున్నారు. భక్తుల సౌకర్యం కోసం ఆలయమంతటా షామీయానాలు వేశారు .అదే సమయంలో క్షేత్రానికి వచ్చే భక్తులకు భద్రతాపరంగా బనగానపల్లె సీఐ తిమ్మారెడ్డి ఆధ్వర్యంలో బనగానపల్లె ఎస్సైలు రామిరెడ్డి, వీరాంజనేయులు, నందివర్గం ఎస్సై రామానుజన్ రెడ్డి పెద్ద ఎత్తున పోలీసు సిబ్బంది రక్షణ కల్పించారు.

## కన్నులపండుగ శ్రీనేలబిలం మల్లేశ్వర స్వామి తిరుణాల..పోటెత్తిన భక్తులు

**విశాలాంధ్ర–కొలిమిగుండ్ల :** మూడు జిల్లాల సరిహద్దుల్లో మండలంలోని బందార్ల పల్లి గ్రామం శ్రీ నేలబిలం మల్లేశ్వరస్వామి ఆలయానికి భక్తులు పోటెత్తారు. దర్శనానికివేలాదిమంది తరళి రావడంతో శైవ క్షేత్రం శివనామస్మరంతో మారుమోగింది. ప్రతి ఏటా కార్తీక మాసం కడ సోమవారం నిర్వహించే స్వామికళ్యాణ, తిరుణాల మహోత్సవానికి వేలాదిమంది తరలివచ్చి పాల్గొన్నారు. తెల్లవారుజామునుంటే ఆలయం ఎదుట ఉన్న గుహలోని పవిత్ర జలాలలో స్నానాలు ఆచరించి స్వామి గారిని దర్శించుకున్నారు. మూడు జిల్లాల సరిహద్దుల్లో ఉండడంతో అనంతరం జిల్లా తాడపత్రి, యాడికి మండలాలు కడపజిల్లా మైలవరం, మండలంలోని అంకిరెడ్డిపల్లి చింతలయిపల్లి మదనంతపురం అబ్దుల్లాపురం, కొలిమిగుండ్ల ఇటిక్యాల, కనకాద్రిపల్లి, తుమ్మలపెంట, గోరుమానుపల్లి, ఇటిక్యాల, కల్వటాల, రాఘవరాజుపల్లి, కోరుమానిపల్లి, ఉమ్మాయి పల్లి, చెన్నంపల్లి, తిమ్మానాయునిపేట తదితర గ్రామాల నుండి వేలాదిమంది స్వామి దర్శనానికి వాహనాలలో తరలి వచ్చారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో స్వామి దర్శనానికి భక్తులకు ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లు చేశారు. ఆలయ పరిసరాలలో ఏర్పాటు చేసిన చెక్కభజన, పౌరాణిక నాటక ప్రదర్శనలు ప్రజలను విశేషంగా ఆకట్టు కున్నాయి. తిరుణాల సందర్భంగా తాత్కాలిక ఏర్పర్చిన గాజులు అంగల్లు, తినుబండారాలు దుకాణాలు వద్ద కొనుగోళ్ళతో కిటకిటలాడాయి. చెరకు బండ్ల వద్ద కూడా రద్దీ ఏర్పడింది. ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, ఆళ్లగడ్డ డి.ఎస్.పి వెంకట్రామయ్య తదితరులు స్వామిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. వేలాదిగా తరలివచ్చిన భక్తులకు ప్రజలకు వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ అంబటి గురువిరెడ్డి బ్రదర్స్ ఆధ్వర్యంలో అన్నదానం గావించారు.

# కన్నుల పండువగా చెంచుల వనభోజనం

**విశాలాంధ్ర –ఆత్మకూరు రూరల్ :** మండల పరిధిలోని అమలాపురం చెంచుగూడెంలో గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు జవహర్ నాయక్ ఆధ్వర్యంలో చెంచులకు కార్తీక వనభోజనం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో వివిధ గిరిజన నాయకులు ఆత్మకూరు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ విక్రమ్ సింహ నాయక్, వైసీపీ జిల్లా జోనల్ ఇన్చార్జి శంకర్ నాయక్, గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్రఅధ్యక్షుడు రాజునాయక్, ఆలిండియా బంజారా సేవాసంఘం రాష్ట్ర యువజన వర్కింగ్ ప్రెసిడెంట్ బాలు నాయక్, గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవినాయక్, ఆలిండియా బంజారా సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు విజయ్ నాయక్, సుధాకర్ నాయక్, బాలాజీ నాయక్‌లు పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ అంతరించిపోతున్న చెంచుల జాతిని గుర్తించి వారికి అనేక సహాయసహకారాలు అందిస్తున్న జవహర్‌నాయక్‌కి అభినందనలు తెలిపారు. వారికి ఎల్లవేళలా వారి అభివృద్ధికి కృషి చేస్తున్నటువంటి వ్యక్తి. నేడు ఎవరైనా ఉన్నారంటే జవహర్ నాయక్ అని ఈ ప్రాంతంలో ఎవరిని అడిగినా చెప్తారన్నారు. ఇలాంటి వనభోజన కార్యక్రమాలు ఏర్పాటు చేయడం మనుషులకు దగ్గర అవుతారని వచ్చే ఏడాది కూడా ఇలాంటి కార్యక్రమం జరిపించాలని ఇలాంటి కార్యక్రమానికి మా వంతుగా మేము సహాయ సహకారాలు అందిస్తామన్నారు. అనంతరం ఆలిండియా బంజారా సేవా సంఘం రాష్ట్ర నాయకుడు ఎస్.కె బాలునాయక్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఇప్పటికే చెంచులు చాలా మంది అంతరించిపోయారని వారికి పట్టణంలో బతికే స్వేచ్ఛ ప్రభుత్వాలు కల్పిస్తున్న ఇప్పటికి వాళ్ళు అడవిని నమ్ముకుని జీవిస్తున్నారని అలాంటి వాళ్ళని గుర్తించి మంచి జ్ఞానాన్ని బోధిస్తూ వారిని జాగ్రత్త పరుస్తున్న జోహార్ నాయక్ అన్నకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు . గిరిజనులకు మంచిగా చదువుకోవాలని అనేక సంక్షేమ పథకాలు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేస్తుందని ఎలాంటి పథకాలను వారు సద్వినియోగం చేసుకోవాలని గిరిజనులకు ఉండే ఆయుధం ఒక్కటే చదువు ఒక్కటేనని ఆయన అన్నారు. ఇలాంటి కార్యక్రమానికి మేము మా వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. జవహర్ నాయక్ మాట్లాడుతూ ఎంతటి మంచి కార్యక్రమానికి నాకు సహకరించిన ప్రతిఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఎందుకంటే ఇలాంటి కార్యక్రమం చేయడం ఒకరితో అయ్యే పని కాదని అందరం కలిస్తే తప్ప ఇలాంటి పనులు జరుగుతాయన్నారు. ఇప్పటికే చెంచులు చాలా మంది మతమార్పిడులకు గురవుతున్నారని వారిని మత మార్పిడి కాకుండా హిందూ మతంలోనే ఉండే విధంగా ఇక్కడ ఒక దేవాలయాన్ని కూడా ఏర్పాటు చేసిందని తెలిపారు. ఆ దేవాలయానికి మైకు కావాలంటే ఆత్మకూరు పట్టణానికి చెందిన డా. వైశాలి ఇచ్చారని గుర్తుచేశారు. చెంచులకు సేవచేయడంలో తనకు ఎంతో సంతృప్తినిస్తుందని అమాయక ప్రజలు ఎవరంటే చెంచులే అని ఒకరికి హాని చేసే మనుషులు కారని, ఏదో పెద్దపెద్ద కోరికలు లేని మనుషులు ఎవరైనా ఉన్నారంటే ఒక చెంచులు మాత్రమే అని ఆయన కొనియాడారు. వాళ్ళ సేవకు నా

సాయి శక్తుల మేరకు కృషి చేస్తానని అన్నారు. వివేదికపై అనేక గిరిజన సంఘ నాయకులు కలవడం చాలా సంతోషాన్నిస్తుందని ఆయన అన్నారు. ఆత్మకూరు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ విక్రమ్ సింహ నాయక్ మాట్లాడుతూ ఇక్కడున్న సమస్యలు తెలుసుకున్నానని ఇక్కడ ప్రధాన సమస్య స్కూల్ లేదని మీరు చెప్పడం చాలా బాదేస్తుందని , త్వరలోనే ఈ విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి కచ్చితంగా ఇక్కడ స్కూలు ఏర్పాటు చేసే విధంగా చేస్తానన్నారు. అదేవిధంగా ఇక్కడి ప్రజలను జగనన్న ప్రభుత్వంపై కొంతమందితో మాట్లాడితే వాళ్ళ యొక్క ఆనందాలను హద్దులులేవని కచ్చితంగా వీరి కావాల్సిన సదుపాయాలు ఏర్పాటు చేయడానికి తన వంతుగా కచ్చితంగా కృషి చేస్తానన్నారు.

కార్యక్రమంలో వెంకటాపురం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటరమణ, సర్పంచ్ దేవీబాయి,ఉపాధ్యాయులు తిక్కస్వామి,నాగస్వామి నాయక్ రమేష్ నాయక్, హనుమంతు నాయక్,సమరసత సేవా ఫౌండేషన్ రాజేష్, వెంకటేశ్వర్లు, వెంకటమ్మ గంగమ్మ, పాల్గొన్నారు.

## విజ్ఞాన యాత్రను బహిష్కరణ

**విశాలాంధ్ర – నంద్యాల:** నంద్యాల మున్సిపాలిటీ ఆధ్వర్యంలో కౌన్సిలర్లు చేపట్టిన విజ్ఞాన యాత్రను 12వ వార్డు కౌన్సిలర్ ఖండే శ్యాం సుందర్ లాల్ బహిష్కరించారు. తన వార్డులో జరిగిన గడప గడప కు మన ప్రభుత్వం కార్యక్రమానికి మున్సిపల్ అధికారులు ప్రోటోకాల్ పాటించకపోవడం, స్థానిక కౌన్సిలర్ అయిన తనను పిలువకపోవడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేస్తూ, అధికారుల చర్యలకు నిరసనగా తాను కౌన్సిలర్ల విజ్ఞాన యాత్రను బహిష్కరిస్తునట్లు ఆయన వెల్లడించారు. సోమవారం మున్సిపల్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇతర వార్డులలో జరిగే అభివృద్ధి కార్యక్రమాలకు పిలిచే అధికారులు తన వార్డులో జరిగే కార్యక్రమాలకు ఎందుకు పిలువలేదని అధికారులను ప్రశ్నించారు. ప్రతిపక్ష, స్వతంత్ర కౌన్సిలర్ లకు ప్రోటోకాల్ వర్తించదా అని నిలదీశారు. ఉద్దేశ్య పూర్వకంగానే తనను పిలువలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే విజ్ఞాన యాత్ర పేరుతో కౌన్సిలర్లు చేపట్టిన టూర్ ను తాను బహిష్కరిస్తునట్లు తెలిపారు. కౌన్సిల్ లో తీర్మానించిన వాటికే దిక్కు లేదని, కేరళలో జరిగిన సాలీడ్ వెస్ట్ మేనేజ్ మెంట్, అక్కడ అభివృద్ధిని చూసి ఇక్కడ అభివృద్ధి చేస్తామంటే ప్రజలు నమ్మరని కేవలం విహార యాత్ర కోసం అభివృద్ధిని సాకుగా చూపుతున్నారని, ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని ఆయన ఆరోపించారు.

## యాజమాన్య పద్ధతుల్లో పండించిన వరి పంటలను పరిశీలన

**విశాలాంధ్ర – సి.బెళగల్ :** మేలైన యాజమాన్య పద్ధతుల్లో పండించిన వరి పంటలను ఆంధ్రప్రదేశ్ స్టేట్ఆర్గానిక్ ప్రొడక్ట్స్ సర్టిఫికేషన్ అధికారి డా. ప్రతాపరెడ్డి పరిశీలించారు. సోమవారం మండల వ్యవసాయ అధికారి జి. మల్లేష్‌కుమార్‌తో కలిసిమండల పరిధిలోని కొండాపురంలో యాజమాన్య పద్ధతుల్లో రైతులు పండించిన వరి పంటలనుఆయన పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డాక్టర్ వైయస్సార్ పొలంబడి ద్వారా మేలైన వ్యవసాయ పద్ధతులను పాటించడం అభినందనీయమన్నారు. గత 15 వారాలుగా కొండాపురంలో వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో మేలైన వ్యవసాయ పద్ధతుల ద్వారా పండించిన ఉత్పత్తులకు ధ్రువీకరణ కార్యక్రమం జిల్లాకు సంబంధించి కొండాపురం రైతుభరోసా కేంద్రపరిధిలో 50 మంది రైతులకు మేలైన యాజమాన్య పద్ధతుల్లో పండించిన వరి పంటలను పరిశీలించి ఆఫీసుఆడిట్ నిర్వహించారు. అనంతరం వారు రైతులతో మాట్లాడుతూ రైతులు చేపట్టిన పనులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రైతులయొక్క క్షేత్రాలకు వెళ్లి వారు అమలు చేసిన మేలైన యాజమాన్య విధానాలతో పండించిన పంట విత్తన నమూనాలను సేకరించి సేకరించిన శాంపుల్స్‌ను ఏపీ రాష్ట్ర ఆర్గానిక్ ప్రోడక్ట్ సర్టిఫికేషన్ అథారిటీ వారు బెంగళూరులోని రిసిద్యూస్ టెస్టింగ్ ల్యాబ్ కు విత్తన నమూనాలను పంపించి పరీక్షలు నిర్వహించి అందులోనిరసాయన అవశేషాలను గుర్తిస్తామన్నారు. అందులో ఎలాంటి రసాయన ఎరువులు,పురుగుమందుల అవశేషాలు లేవని నిర్ధారణ అయిన తర్వాత మాత్రమే రైతులకు వారు పండించిన పం టకు ధ్రువీకరణ పంటలుగా నిర్ధారించి స్కోప్ సర్టిఫికెట్ గుర్తింపును ఇస్తామని ఆయన రైతులకు తెలిపారు. ఈ సందర్భంగా సి.బెళగల్ వ్యవసాయ సాయ అధికారి జి.మల్లేష్‌కుమార్ మాట్లాడుతూ రైతులకు మేలైన వ్యవసాయ విధానాల ద్వారా అవగాహన కల్పిస్తున్నామని ధ్రువీకరణ పొందిన రైతులు పండించిన పంటలకు మంచి గిట్టుబాటు ధర దొరుకుతుందని రాష్ట్రంలోనే కాదు దేశ విదేశాల మార్కెట్లలో ఎక్కడైనా ఈ ఉత్పత్తులను విక్రయించుకోవచ్చన్నారు. తుంగభద్ర సేంద్రీయ వ్యవసాయ ధాన్య మరియు విత్తన రైతుల సంఘం ప్రతినిధులు సీఈవో పి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ మేలైన యాజమాన్య పద్ధతుల ద్వారా 50 మంది రైతులు పండించిన పంటలకు మార్కెట్లో రైతులకు మంచి ధర వస్తుందని ఆయన రైతులకు సూచించారు. కార్యక్రమంలో వీఏఏలు భరత్, రాజశేఖర్, సోమేశ్వరి, ఏఈఓ సిద్దు, సంఘ రైతులు తదితరులు పాల్గొన్నారు.